జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 137 విశాఖపట్నం బుధవారం 10 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

# ఎంపీ సీట్లపై వైసీపీ బస్కీలు

## ఎమ్మెల్యేలకు ఊరింతలు



అమరావతి : సిట్టింగ్ ఎమ్మెల్యే సీట్ల మార్పులు చేర్పులపై రేగిన అసంతృప్తిని నీరుగార్చే క్రమం ఒకవైపు, ఎంపీ స్థానాల్లో అభ్యర్థుల ఖరారుపై మరో వైపు వైసీపీ అధిష్టానం తలమునకలవుతోంది. అటు అసంతృప్తి ఎమ్మెల్యేలకు ఎంపీ టిక్కెట్ల గాలం వేస్తూ.. ఎంపీ టిక్కెట్టుకు తలూపని సిట్టింగ్లకు ఊరింతల తాయిలాలతో అధిష్టానం జోగొడుతోంది. అలిమి కాని చోట పాత అభ్యర్థులనే రంగంలోకి దించుతోంది. ఇక ఎంపీ స్థానాలపైనా దృష్టి కేంద్రీకరిం చింది. పాత ఎంపీల స్థానంలో కొత్త అభ్యర్థుల కోసం అన్వేషి స్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థులే ఎన్నికల ఖర్చు భరిస్తారని, ఎంపీగా పోటీ చేయాలని సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఊరడిస్తోంది. అలివికాని చోట పాత అభ్యర్థులకే ఛాన్స్ ఇస్తున్నట్టు సమాచారం. ఇక ఇప్పటి వరకూ ఒంగోలు ఎంపీ స్థానంపై కొనసాగిన పీటముడి వీడిపోయింది. ఒంగోలు ఎంపీ టికెట్ పైస్పష్టత వచ్చింది. సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశం లేదని జరిగిన ప్రచారానికి తెరపడింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో చర్చలతో అధిష్టానం మాగుంటకు లైన్ క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం తాడేపల్లిలోని సీఎంవోలో సీఎం జగన్ తో బాలినేని భేటీ అయ్యారు. మాగుంట శ్రీనివాసుల రెడ్డికే ఎంపీ టిక్కెట్టు ఇవ్వాలని బాలినేని శ్రీనివాస రెడ్డి అధిష్టానాన్ని ఒప్పించారు. దీంతో ఎమ్మెల్యేగా బాలినేని, ఎంపీగా మాగుంగ పోటీలో ఉంటారు. ఇక నెల్లూరు నుంచి తాను పోటీ చేస్తానని వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఆయన పేరునే ఖరారు చేసినట్టు తెలుస్తోంది. మచిలీపట్నం నుంచి టాలీవుడ్ దర్శకుడు వీవీ.వినాయక్‌ను పోటీకి దించేందుకు చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. కానీ వినాయక్ నుంచి సానుకూల సమాధానం లేకపోవటంతో.. తాజాగా పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథిని రంగంలోకి దించేందుకు అధిష్టానం ఆఫర్ ఇచ్చింది. సారథి మాత్రం మౌన దీక్షలో ఉన్నట్టు సమాచారం.

# బీసీ అభ్యర్థే మా ముఖ్యమంత్రి

### అవినీతి రహిత పాలన, ప్రతీ కుటుంబాన్ని లక్షాధికారుల్ని చేయడమే మా లక్ష్యం

### ఆల్‌తెలుగుప్రజాపార్టీ అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్యారావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: చట్టసభల్లో ప్రతి కులానికి సమన్యాయం చేయాలని దృఢ సంకల్పంతో ఆవిష్కృతమైన "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" ఆంధ్రప్రదేశ్ లో పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకుల నియామకం కోసం విజయవాడ గవర్నర్ పేటలోని శ్రీ శారదా టవర్స్ లో మంగళవారం పార్టీ ఆఫీసులో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే 12 గ్యారెంటీ లను అమలు చేస్తామని, ఇప్పటి వరకు బీసీ కులస్తులు ఒక్కరు కూడా ముఖ్యమంత్రి కాలేదని, రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీ వర్గం నుండి ముఖ్యమంత్రి చేయడ మే తమ లక్ష్యం అని, అప్పుడే బీసీ లకు న్యాయం జరిగినట్లు భావించాలని పేర్కొన్నారు.అన్ ఎంప్లాయ్‌మెంట్ హటావో అనే కార్యక్రమాన్ని రూపొందించామని, ప్రతీ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారికోసం డార్మిటరీ లను నిర్మించి అందులో ఉద్యోగ శిక్షణ ఇప్పిస్తామని,ఉద్యోగం పొందిన తరువాత డార్మిటరీ నుండి బయటకు వచ్చే వరకు అన్ని ఉచిత సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 65 శాతం మాత్రమే వ్యవసాయం జరుగుతుందని, ఉత్పత్తి పెరిగేలా ప్రతీ పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ఇస్తామని,పాల ఉత్పత్తి పెరగడం కోసం ఎన్ని గేదెలనైనా సబ్సిడీ రూపంలో ప్రజలకు అందిస్తామని,పుట్టిన ప్రతీ బిడ్డ పేరుపై లక్ష రూపాయలు బాండ్ ఇస్తామని, పావలా వడ్డీకే పదిలక్షల రూపాయల ఋణాలు ఇస్తామని తద్వారా కులవృత్తులు చేసుకునే వారికి లబ్ది జరుగుతుందన్నారు.రజక, నాయి బ్రాహ్మణ, కల్లు గీత, కుమ్మరి, కమ్మరి కార్మికులు వంటి ప్రతీ కులానికి లబ్ది చేకూరే విధంగా తమ పార్టీ మేనిఫెస్టో రూపొందించామని,ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందేలా చేస్తామని, పేదల చెంతకే న్యాయం అన్న విధంగా పేద ప్రజలు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకుండా ఇరు వర్గాల వారికి న్యాయవాదుల ను కేటాయించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అగ్రకుల పేదలకు కూడా వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు ఇస్తామన్నారు. అవినీతి రహిత పాలన అందించడం కోసం ప్రతీ కాంట్రాక్టు కు ముందు, తరువాత శ్వేత పత్రం విడుదల చేస్తామని తాము అధికారంలోకి రావడం తోనే తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన 12 గ్యారెంటీ లను, 9 ప్రగతి వరాలను అమలు చేస్తామని,అణగారిన వర్గాల కోసం వస్తున్న ఆల్ తెలుగు ప్రజాపార్టీ కి ప్రజలం దరు మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్టేట్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ తమనం విజయ్ కుమార్ , స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్, చింతల కృష్ణ , ద్రాక్షారం సూరిబాబు , రిక్కా గురుమూర్తి , ధనాలకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఛలో విజయవాడ ..

## వేలాదిగా తరలివచ్చిన ఉపాధ్యాయులు... ఎక్కడికక్కడ అరెస్ట్‌లు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ పిలుపునిచ్చిన 'ఛలో విజయవాడ' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. నగరంలోని జింఖానా మైదానంలో నిరసనకు అనుమతి కోరగా.. పోలీసులు నిరాకరించారు. దీంతో విజయవాడ లెనిన్ సెంటర్‌కు యూటీఎఫ్ నాయకులు, వేలాదిగా ఉపాధ్యాయులు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో జీతాలు, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో వారిని పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించి అధ్యక్ష, కార్యదర్శులను నిర్బంధించారు. విజయవాడ లో 144 సెక్షన్‌విజయవాడలో టీచర్స్ ఫెడరేషన్ యుటిఎఫ్ తలపెట్టిన ధర్నాతో పోలీసులు అప్రమత్తమయ్యారు. యుటిఎఫ్ ధర్నాకు అనుమతులు లేదన్నారు. విజయవాడలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ధర్నా నేపథ్యంలో పోలీసులు ధర్నాకు వెళ్లకుండా టీచర్ల ను ముందస్తు అరెస్టులు చేశారు.. నగరంలోకి ప్రవేశించకుండా నలుమూల చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ఆందోళనకు తరలివస్తున్న వందలాది మంది టీచర్లను అక్కడే నిలువరించారు. మరో వైపు విజయవాడ ధర్నా చౌక్ వద్ద మున్సిపల్ కార్మికులు, అంగన్వాడిల ధర్నాలు కొనసాగుతున్నాయి.

## ఏపీలోని ముఖ్య పార్టీ నేతలతో

# సీఈసీ సమావేశం..

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలోని ముఖ్యపార్టీ నేతలతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అధికార వైసీపీతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. ఇటు అధికార వైసీపీ, అటు టీడీపీ, జనసేన కూటమి విజయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో ఈసీ కూడా తమ ఓట్ల జాబితాను ఖరారు చేసేందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ సిద్ధమైంది.సీఈసీ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ సోమవారం రాత్రి విజయవాడ చేరుకున్నారు. మంగళ, బుధవారాలు రాజకీయ నాయకులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగానే ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్సీపీ, తెలుగుదేశం, జనసేన అధినేతలతో సమావేశం కానున్నారు. ఉదయం 10 గంటలకు రాజకీయ పార్టీలతో సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కలిసి పాల్గొననున్నారు.

# శ్రీశైలం డ్యాం మరమ్మత్తులపై ప్రభుత్వం దృష్టి..

### ప్రాజెక్ట్‌ను పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందం



శ్రీశైలం, ప్రజాపాలన ప్రతినిధి: సున్నిపెంట ఏపీ జెన్కో గెస్ట్ హౌస్ కి చేరుకున్న ప్రతినిధుల బృందం ఈ రోజు శ్రీశైలం డ్యామ్ వద్దకు జలాశయనికి సంబంధిత అధికారులతో డ్యామ్ చేరుకున్నారు. ముందుగా జలాశయం గేట్లు, గ్యాలరీ, డ్యామ్ ముందు భాగంగాలో ఏర్పడిన ప్లంజ్ పూల్ ను పరిశీలించారు. శ్రీశైలం జలాశయం మరమ్మత్తులతో పాటు డ్యామ్ ముందు భాగంలోని దెబ్బతిన్న కొండ ప్రాంతానికి సంబంధించిన పనులకు సందర్శించారు. అయితే జలాశయం మరమ్మతులకు 700 నుండి 800 కోట్లు అవుతుందని అంచనా వేశారు.నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయం డ్రిప్ ప్రాజెక్టు నిధుల వినియోగానికి సంబంధించిన పర్యటనలో భాగంగా ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి హొండా నేత్రత్వంలో 10 మంది బృందంతో పరిశీలించారు . సోమవారం రాత్రి సున్నిపెంట ఏపీ జెన్కో గెస్ట్ హౌస్ కి చేరుకున్న ప్రతినిధుల బృందం ఈ రోజు శ్రీశైలం డ్యామ్ వద్దకు జలాశయనికి సంబంధిత అధికారులతో డ్యామ్ చేరుకున్నారు. ముందుగా జలాశయం గేట్లు, గ్యాలరీ, డ్యామ్ ముందు భాగంగాలో ఏర్పడిన ప్లంజ్ పూల్ ను పరిశీలించారు. శ్రీశైలం జలాశయం మరమ్మత్తులతో పాటు డ్యామ్ ముందు భాగంలోని దెబ్బతిన్న కొండ ప్రాంతానికి సంబంధించిన పనులకు సందర్శించారు.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS — SNEHA CLUB — PAY BACK TO SOCIETY
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS — SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## చీరాల రెడ్డి జన సేవా సంఘం ఆధ్వర్యంలో కోలాటం దుస్తుల పంపిణి



వేటపాలెం, జనవరి 09, ప్రజాపాలన : వేటపాలెం మండలం అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 2023-24 విద్యను అభ్య సిస్తున్న విద్యార్థులకు, రెడ్డి జన సేవా సంఘం చీరాల వారి ఆధ్వర్యంలో, సంఘ అధ్యక్షులు భవనం బద్రిరెడ్డి, కార్యదర్శి బొందలపాటి జయభా రత రెడ్డి లు పాల్గొని, పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు కోలాటం ఏకరూప దుస్తులను ఉచితంగా అందజేశారు. వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువు ఒక్కటే కాకుండా, ఎవరికి నచ్చిన కళను వారు నేర్చుకోవడం ద్వారా, అద్భుతంగా రాణించిన వారు అనేక రంగాలలో ఉన్నారని, ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా, ఇష్టంతో చేయాలని, అందరూ బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని, విలువల తో, సంస్కారంతో కూడిన విద్య నేర్చుకుంటే, అందరూ ఉన్నత స్థితికి ఎదుగుతారని, అందరూ అదే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, కమురున్నిసా బేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విద్యాభారతి స్మార్ట్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



చీరాల, జనవరి 09, ప్రజాపాలన : చీరాల మండలం ఈపూరుపాలెం లోని, శ్రీ విద్యా భారతి స్మార్ట్ స్కూల్ లో, సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలతో పాటు, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆయా పోటీ లలో విద్యార్థినీ, విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి, భోగి మంటలు వేసి, సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన చూపరులను విశేషంగా అలరించింది. కార్య క్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్య ప్రతినిధులు మళ్ళా వాసవి చంద్రిక, విజయకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయే తర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యావికాస్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



గుడివాడ : రంగు రంగుల రంగువల్లులు, సంక్రాంతి పాటలు పాడి, భోగి మంటలు, గంగిరెద్దుల సన్నాయి వాయిద్యాలు, ముత్యాల ముగ్గులు, గుమ్మడిపూలు, గొబ్బిళ్ళు, చిన్నారుల ఆనందోత్సాహాల చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణల మధ్య విద్యావికాస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. మంగళవారం స్థానిక బైపాస్ రోడ్డులోని విద్యావికాస్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంకాత్రి పండుగాను ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయలతో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పొన్నూరులో ఆల్ తెలుగు ప్రజాపార్టీ జెండా ఆవిష్కరణ









పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి: చింతలపూడి గ్రామంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్య రావు చేతుల మీదుగా జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్య రావు మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాలను అవినీతి రహిత రాష్ట్రాలుగా రూపొందించడమే సత్సంకల్పంతో మన రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కుటుంబానికి పని కల్పించాలని, ప్రతి కుటుంబాన్ని లక్షలాదికారులుగా చేయు లక్ష్యంతో ఆల్ తెలుగు ప్రజా పార్టీని స్థాపించి, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 294 అసెంబ్లీ నియోజకవర్గాలు 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కమిటీలు వేశామని, ఆంధ్రాలో అన్ని నియోజకవర్గాలు తెలంగాణలో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామని, పది లక్షల మంది సభ్యత్వం మద్దతు తోపార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలిపినారు. మా సంకల్పానికి మద్దతిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఆల్ తెలుగు ప్రజా పార్టీని బలోపేతం చేయడానికి సహకారం అందించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ స్పోక్ పర్సన్ డాక్టర్ తమనం. విజయకుమార్ మాట్లాడుతూ మన ప్రాంత వాసిగా డాక్టర్ కటికల. శివ భాగ్య రావు ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తూ ఏడు సంవత్సరాల ముందే రిటైర్మెంట్ తీసుకొని, సేవ చేయాలనే దృక్పథంతో 42 సంవత్సరాల నుంచి అంటే డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నప్పటి నుంచి వారి తల్లి గారి పేరు మీద సేవా కార్యక్రమాలు చేస్తూ స్నేహ క్లబ్ అనే సేవా సంస్థను స్థాపించి ఆ క్లబ్బులో వేలాది మందిని భాగస్వాములుగా చేసి వారి సహకారంతో 18 లక్షల మందికి విద్యా ఉద్యోగ మరియు ఆరోగ్యపరమైన సహాయ సహకారాలు అందించడం శివ భాగ్య రావు ద్వారానే సాధ్యమైనదని, అటువంటి సేవా తత్వత కలిగిన మంచి వ్యక్తులను ఆదరించాలని వారు స్థాపించిన ఆల్ తెలుగు ప్రజా పార్టీకి అందరూ సంపూర్ణ మద్దతును అందజేసి బీసీ అభ్యర్థి ని సీఎం కాన్సెప్ట్ ఆచరణలో చూపించాలని, తమ ఓటు హక్కు ద్వారా ఆల్ తెలుగు ప్రజా పార్టీని గెలిపించాలని కోరారు . ఈ సందర్భంగా చింతలపూడి గ్రామంలోని వారినిపార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. పై కార్యక్రమంలో కేరా క్రాంతి కుమార్ బొల్లా నాగేంద్ర కుమార్ , పెరికల విజయకుమార్, కటికల పరిశుద్ధ రావు ,కటికల తిరుపతయ్య ,కటికల చిన్నబాబు , మంచాల ఏసమ్మ, దాసరి వెంకటేశ్వర్లు ,మార్పు రవి ,కొప్పుల వంశి, పోతూరి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు

## జన హితం..., ముఖ్యమంత్రి జగన్ అభిమతం: వైసిపి చీరాల పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి



చీరాల, జనవరి 09, ప్రజాపాలన : జన హితం..., ముఖ్యమంత్రి జగన్ అభిమతం...,అని, ప్రజా సంక్షేమం కోసం, చరిత్రలో సువర్ణాక్షరా లతో లిఖించి నిలిచి పోయేలా, పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తూ, దైవ సమానులుగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, వైసిపి చీరాల పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి అన్నారు. ముఖ్యమంత్రి, జన నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సం కల్ప పాదయాత్ర, ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా, చీరాల గడియార స్థంభం సెంటర్ నందు, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, మండలాధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జైసన్ బాబు,వైసిపి నేతలు తదితరులు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగోలేకపోయినా, క్రమం తప్ప కుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ చీరాల పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జీ అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొని గల జైసన్ బాబు, వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, వేటపాలెం మండలపార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జిల్లా కార్య దర్శులు శిఖా సురేష్, బండారు శివపార్వతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిలుకోటి శ్రీనివాసరావు, దాసరి శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షులు జగ్గారావు, వేటపాలెం యూత్ అధ్యక్షులు ఆవుల అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు , బత్తుల అనీల్, కంపా అరుణ్, అప్పల శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్చార్జిలు ప్రసాద రెడ్డి, షేక్ సుభాని, కోలా శివకృష్ణ, షేక్.మహిమూద్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, మస్తాన్, సొసైటీ అధ్యక్షులు బోయిన కేశవులు, సీనియర్ నాయకులు, వాసిమళ్ళ వాసు, మల్లి రామకృష్ణ, తలకాయల సుధీర్, సాయిలు వాసుదేవరావు, మామిడాల సుబ్బారావు, శీలం వెంకటేశ్వరమ్మ, యూత్ నాయకులు డొక్కా ప్రవీణ్, బట్టు పోతురాజు, తేళ్ళ ప్రశాంత రాజు, కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల ఎన్.ఆర్.అండ్.పి.యం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం




చీరాల, జనవరి 09, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అ ండ్.పి. యం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయమని, ఆశ్రమ నిర్వాహకులు, పలువురు వక్తలు, అసోసియేషన్ సభ్యులను అభినందించారు. చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, కోటయ్య అనాథ వృద్ధాశ్రమంలోని వృద్దులకు, పిల్లలకు, మట్టుపల్లి అనిల్ కుమార్ సహకారంతో, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సామాజి క సేవా దృక్పథంతో సహకారం అందించిన మట్టుపల్లి అనిల్‌కుమార్ ను, అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ, సభ్యులు ప్రత్యేకం గా అభినందించారు. కార్యక్రమంలో చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రెటరీ చారు గుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, గొడవర్తి సుధాకరరావు, ఏ.వి.మురళీ, కె.వి.సుబ్బారావు, నారాయణ మూర్తి, పూర్ణచంద్రరావు, బ్రహ్మానందం, చింతా రమేష్, బాలగంగాధరరావు, వాకర్స్, ఆశ్రమ నిర్వాహకులు, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కాదు... సంక్షోభంలో రాష్ట్రం

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి

### జగన్ పాలనలో రైతుకు ఉరి ఇరిగేషన్ బలి.. చీకట్లో రాష్ట్ర యువత భవిష్యత్తు

### కౌలు రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండో స్థానం..మూడు నెలల్లో ప్రజా రాజధాని నిర్మాణం



పర్చూరు, జనవరి 09, ప్రజాపాలన : అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్, జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని, ఇరిగేషన్ వ్యవస్థను బలి చేసి, రైతులకు ఉరి వేశారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసిపి పాలనలో విధ్వంసం...అరాచకంతప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అసమర్థ ముఖ్యమంత్రి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేత తో పాలన మొదలు పెట్టి, రాష్ట్రాన్ని కూల్చేశాడన్నారు.

ఇరిగేషన్ బలి

ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేసి, రైతన్నలను బలి చేసి.., వ్యవసాయ శాఖను మూసేశారన్నారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడని, ధాన్యం రైతు దగా పడ్డాడన్నారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు, ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంమూలంగా, రైతులు రోడ్డున పడ్డారన్నారు.

జగన్ రికార్డ్.

రాష్ట్రాన్ని కౌలు రైతు ఆత్మహత్యలలో రెండో స్థానంలో...., రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో.., రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చి, జగన్మోహన్ రెడ్డి రికార్డు నెలకొల్పాడని ఎమ్మెల్యే ఏలూరి ఎద్దేవా చేశారు. ధాన్యం కొనే వారు లేరు...., డ్రిప్ సబ్సిడీలు రాక...,మద్దతు ధర మాటే లేక, అన్నదాతకు భరోసా లేకుండా చేశారన్నారు. రైతు ద్రోహి జగన్ ను, రైతు లోకం క్షమించదన్నారు.

ఇరిగేషన్ సర్వనాశనం

తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కా దిగా సరిపోయిందన్నట్లు, జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్‌ను నాశనం చేశాడన్నారు. ఈ ముఖ్య మంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా? అని ప్రశ్నించారు. పట్టిసీమ కడితే చంద్రబాబు మీద కోపంతో, దాన్ని పాడు పెట్టాడన్నారు. బు ద్దున్నోడు ఇలా చేస్తాడా..? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడని మండిపడ్డారు. జగన్ చేసిన నిర్వాకం వల్ల ఎంత నష్టం జరిగిందో, ప్రజలందరూ ఆలోచించాలన్నారు. ప్రాజెక్టులు కాదు కదా..., కనీసం కాలువల్లో పూడిక, తీయలేని దు స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టడం సిగ్గు సిగ్గు అని, ఈ ప్రభుత్వం పనీతీరు ఏమిటో, అర్థం అవు తుందన్నారు.

చీకట్లో యువత భవిత

జగన్ పాలనలో ప్రధాన బాధితులుగా యువత మిగిలారన్నారు. మన బిడ్డల జీవితాలు, అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఒక్క డిఎస్సీకి దిక్కు లేదని, పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదని, పెట్టుబడులు లేవని, తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువస్తే..., జగన్ మాఫియా తెచ్చాడని, చంద్ర బాబు పెట్టుబడులు తెస్తే ..., జగన్ ప్రభుత్వం టెర్రరిజం తెచ్చి, కంపెనీలను తరిమేశాడని ఆరోపించారు. చంద్ర బాబు ఉద్యోగాలు తెస్తే...,జగన్ గంజాయి తెచ్చాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో, నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు ఇస్తే..., జగన్ వాలం టీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలు ఇచ్చాడని, ఎద్దేవా చేశారు.

సంక్షేమం కాదు...సంక్షోభం

పన్నుల బాదుడుతో, రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా, మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్ అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్ మెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్. ఇలా ఒకటి కాదు రెండు కాదు.., ఏకంగా 100 కుపైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడన్నారు. అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారని అన్నారు.

ఎవరికో పుట్టిన బిడ్డకు...,

జగన్ తీరు ఏంటంటే,ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు కడితే, అతను రంగులు వేసుకుంటాడని, ప్రాజెక్టులు కడితే, అతని పేరు రాసుకుంటాడన్నారు. మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదేమన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టా పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరుపు చుట్టమా..?నాన్న తరుపు చుట్టమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విశ్వసనీయత నాతో పుట్టిందని చెప్పుకొచ్చి, మడమతిప్పడం తెలియదని, మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, కేసు ల కోసం రాజీపడి, మొదటి ఢిల్లీ మీటింగ్ లోనే, మెడలు టపీమని దించాడని ఇదీ జగన్ విశ్వసనీయత అన్నారు. మద్యపాన నిషేధం అని మ హిళలను నమ్మించి...., ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి, బూమ్ బూమ్ అమ్ముతున్నాడన్నారు.

విజన్...

మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, నేడు తెలంగాణ టాప్ స్టేట్ గా ఉండడానికి, చంద్రబాబునాయుడు విజన్ కారణమన్నారు. చంద్రబాబు తరువాత వచ్చిన సిఎం లు అన్నీ కూల్చివేసి ఉంటే...,ఈ సైకోలా ఆలోచించి ఉంటే, హైదరాబాద్ నగరం ఉండేదా? అని ప్రశ్నించారు. మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్ అని, అద్భుత రాజ ధాని అమరావతిని కట్టి తీరతామన్నారు.

## చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి

**మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదు**



బద్వేలు, ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదల చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు మంగళవారం బద్వేలులో ఉదయం 10 గంటలకు స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ నాయకులు తో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమావేశ ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారు మడమ తిప్పారు రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ అభ్యర్థులు అనేకసార్లు నిరసనలు ప్రదర్శనలు ధర్నాలు చేసినప్పటికీ స్పందించకపోవడంతో మూడవ తేదీన విద్యాశాఖ మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు అయినా సరే ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈనెల 10వ తేదీన ఈ ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకోవడానికి చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిని తప్పనిసరి పరిస్థితుల్లో చేపడుతున్నట్లు వారి తెలిపారు ఈ ముట్టడితో అయినా రాష్ట్ర ప్రభుత్వం చలనం వస్తుందేమో అని తెలిపారు ఇప్పటికైనా సరే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకపోతే పదో తేదీన రాష్ట్రంలోని 10 లక్షల మంది డిఎస్సీ అభ్యర్థుల యొక్క సత్తా ఏంటో జగన్మోహన్ రెడ్డికి రుసి చూపిస్తామని హెచ్చరించారు నిరుద్యోగులు అందరూ సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడిలో పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ మెడలు ఉంచి డీఎస్సీ సాధించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఉపాధ్యక్షులు జివి రమణారెడ్డి ఆంజనేయులు సహాయ కార్యదర్శులు బాల గురవయ్య ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 506 మంది టీచర్, ఆయాలకు ఒక్కొకరికి 25 కేజీల బియ్యం ఇచ్చిన అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల జిల్లా ప్రజపాలన జనవరి 9: అంగన్వాడీ వర్కర్స్ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. 29 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్ష కు ఆయన సంఘీభావం తెలిపారు. చిరుద్యోగులైనటువంటి అంగన్వాడీ లపై ప్రభుత్వం పునరాలోచన చేసి ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు వారి సహేతుకమైన డిమాండ్లను తక్షణం స్పందించి అమలు చేయాలన్నారు పసిపిల్లలు, బాలింతలకు సేవ చేస్తూ చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని 253 అంగన్వాడీ సెంటర్ల పరిధిలో విధులు నిర్వహించుచు ఈ నెల రోజుల జీతభత్యాలు లేకుండా ఇబ్బంది పడుచున్న షుమారు 506 మంది టీచర్ మరియు ఆయలకు ఒక్కొకరికి 25 కేజీల బియ్యం నా వంతు గా సహకారం అందజేయడమైనది.

## డోకిపర్రులో "జగనన్నఆరోగ్య సురక్ష రెండవ విడత"



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలము లోని డోకిపర్రు గ్రామ సచివాలయము- 1 లో కేంద్రంలో రాష్ట్ర ప్రజలందరు ఆరోగ్యంగా వుండాలనే సదాశయంతో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమమునకు డోకిపర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటీకి , సిహెచ్ఓలు,ఎ ఎన్ ఎమ్ లు మరియు వాలంటీర్ లు నిర్వహించిన సర్వేలో గుర్తించిన 448 మందిని శిబిరానికి తీసుకోని వచ్చి వారికి ప్రభుత్వ వైద్యులు మరియు వైద్య సిబ్బందిచే పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఎంపిపి శ్ కొడాలి సురేష్ , సర్పంచ్ గోసాల జ్యోతి, ఎంపిటిసి శ్రీ మెరుగు నాగేంద్ర రావు గారు , డాక్టర్ శ్రావ్య, డాక్టర్ అమీర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ మస్తాన్, చిన్న పిల్లల డాక్టర్ మరియు వైద్య సిబ్బంది, డోకిపర్రు పంచాయతీ కార్యదర్శి శ్రీ యస్. రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటిర్లు, గ్రామం లోని ప్రజలు ఎక్కవ మంది హాజరై ప్రభుత్వం గ్రామ గ్రామన కల్పిస్తున్న ఆరోగ్య సురక్షా కార్యక్రమము ప్రజలందరిలో ఆరోగ్యాన్ని నింపే ఓ గొప్ప కార్యక్రమం చేపట్టిందని, రెండవ విడత చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## టిడిపి విష ప్రచారాన్ని తిప్పికొడదాం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధిపట్టణం, గెంటేల శకుంతలమ్మ కళాశాల ఆడిటోరియం నందు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆత్మీ య సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నా యకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పగిడిపల్లి చైతన్య రెడ్డి పాల్గొ న్నారుఈ సందర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలన దేశంలోనే చరిత్ర సృష్టించిందని అన్నారు. మ న రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి అనేక రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయి అన్నారు. రాష్ట్రంలో టిడిపి దుష్ట చతుష్టయం, పచ్చ మీడియా దుష్ప్రచారాన్ని వైఎ స్ఆర్సిపి సోషల్ మీడియా సభ్యులే తిప్పి కొట్టాలి అన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని, వాస్తవాలను సోషల్ మీడి యా వేదికగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన బా ధ్యత మన సోషల్ మీడియాపై ఉందని చెప్పారు. రా నున్న ఎన్నికల్లో మరింత బలంగా పనిచేసే పార్టీ విజ యానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తలకు కన్వీ నర్లకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. అ నంతరం పాదయాత్ర పూర్తయి నేటి 5ఏళ్ల అయిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగిందిఈ కార్యక్ర మంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగే శ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ మున్సిపల్ కౌ న్సిలర్లు, రామకృష్ణ వీరమాచినేని నవీన్, షేక్ ఖ దీర్, మండల కన్వీనర్లు నల్లబోతుల వెంకటేష్, నరేష్, ఈద ర వెంకట్రావు, గ్రామ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కా ర్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వనిత క్లబ్ ఆధ్వర్యంలో భోగిపళ్ళ కార్యక్రమం



నరసాపురం, జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి) : సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం స్థానిక రాయపేటలోని ఆర్కో ప్లే స్కూలులో యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో భోగిపళ్ళ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనితా క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో భోగిపళ్ళ కార్యక్రమం చాలా ప్రాశస్తమైనదని ఈభోగిపళ్ళను పిల్లలకు వేయడం ద్వారా వారికి మంచి ఆరోగ్యం చేకూరుతుందని పిల్లలు భోగభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ పుప్పాల ఉమామహేశ్వరి, సెక్రటరీ బండి నాగ వెంకట స్వర్ణలత, ట్రెజరర్ రంగినీడి భరణి, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల ఉషా కమల, జాయింట్ సెక్రెటరీ తోట భారతి, ఆర్కో స్కూల్ డైరెక్టర్ కొమ్మూరి వాణి, ప్రిన్సిపల్ వాణి రామ్, వనిత క్లబ్ సభ్యులు తోట అరుణ, సుంకర రాజకుమారి, పుప్పాల శశికళ, తోట హేమలత, ఆచంట అన్నపూర్ణ, తోట చంటి, తోట ఝాన్సీ, ఆచంట రోహిణి, తోట అనిత, స్కూలు టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దొంగలను వెంటబెట్టుకు వెళ్లి.. దొంగ ఓట్ల పై ఫిర్యాదు

**ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే కుప్పంలో కూడా బాబు ఓడిపోతాడు.**

**చంద్రబాబు చెంచాగా వెళ్ళిన పవన్ కళ్యాణ్**

**పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి**



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి :గత శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అమ్ముడుపోయిన దొంగ.. శ్రీదేవిని వెంటబెట్టుకొని దొంగఓట్లపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు చంద్రబాబునాయుడు వెళ్ళటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు విమర్శించారు. మంగళవారం ఈ అంశంపై ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి అక్కడ నుంచి పారిపోయి వచ్చిన నువ్వా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేదని, దొంగ ఓట్లు అంటూ వై ఎస్ ఆర్ సిపి పై ఫిర్యాదు చేసేదని విరుచుకుపడ్డారు. శాసనసభకు రాని ప్రతిపక్ష నేత అప్రజాస్వామ్యంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడని, ప్రతి ఎన్నికల్లోను డబ్బు, ప్రచారం, మానిఫ్లేట్ తోనే ఆయన నెట్టుకొస్తున్నారన్నారు. పొత్తులో ఉన్న వాళ్ళు ఎలక్షన్ కమిషన్ వద్దకు వెళ్లే పనిలేదని, జనసేనకు గుర్తింపు లేదని, చంద్రబాబు నాయుడు చెంచా లాగానే పవన్ కళ్యాణ్ వెళ్లాడని విమర్శించారు. గ్లాస్ గుర్తుపై ఎందుకు సైకిల్ గుర్తు పైనే పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ హితవు పలికారు. పచ్చ పత్రికలు అభూత కల్పనలు రాస్తున్నాయని, దుష్టపన్నాగాలు ఎన్ని పన్నినా రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో సింగిల్గానే పోటీ చేసి, ముఖ్యమంత్రిగా జగనే మళ్లీ ఆసీనుడౌతాడని ఆశించారు. నన్ను విమర్శించే నైతిక హక్కు కన్నా లక్ష్మీనారాయణకు లేదని, ఆయన విమర్శలపై స్పందించాల్సిన పనిలేదని అంబటి స్పష్టం చేశారు.

## స్వచ్ఛభారత్ కార్మికులు పండుగ పూట పస్తులేనా..?

**20 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వరా..? ఏఐటీయూసీ**



ప్రజాపాలన ప్రతినిధి పోరు మామిళ్ల మండలం: పోరు మామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు, 20 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై మండిపడ్డారు. పోరుమామిళ్ల మండల ఈవోపీ ఆర్డి యాస్మిన్, ఈవో వెంకటసుబ్బయ్య గారికి స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 20 నెలలు వేతనాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పాల పదార్థాలు ఏ ఒక్క షాపుకు వెళ్లిన మీకు ఇవ్వము అని ముఖం మీద చెప్పేస్తున్నారు. ఎవ్వరు కూడా ఇవ్వడం లేదు, ఎన్ని రోజులు మాకు ఈ బాధలు, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ కార్మికులను ఏర్పాటు చేసి , క్లీన్ అండ్ గ్రీన్ ఇండియా మార్చే విధంగా ఫోటోలు తీసుకోవడం, కార్మికులను కలుపుకొని రాష్ట్రంలోని ప్రతి అధికారి ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టుకున్న శబ్ద., వారికి వేతనాలు ఇవ్వడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యని మండిపడ్డారు. కార్మికులకు డ్రస్సులు గానీ, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం గాని, ఉద్యోగ భద్రత గాని, కనీస వేతనం అమలు చేయడంలో గాని, ఎలాంటి అధికారులు పట్టకపోయే. 15 ఫైనాన్స్ లో కార్మికులకు వేతనాలు ఇవ్వాలని జీవోలు తెచ్చినప్పటికీ అవి చెత్త బుట్టకే పరిమిత అయినవి తప్ప, కార్మికులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు పండగ పూట పస్తులు ఉండకుండా వేతనాలు ఇచ్చే ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు రామయ్య, చిన్న రామయ్య, యాకోబు, కార్మికులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్న ప్రసాద వితరణ



మైదుకూరు ప్రజా పాలన ప్రతినిధి:చాపాడు మండలం అల్లాడు పల్లె గ్రామానికి "ఇంద్రప్రస్థ డెవలపర్స్" వెంచర్ అధినేత "పెరుగు నారాయణ యాదవ్' గారి ఆర్థిక సహాయంతో మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చు గర్భిణీ మహిళలకు మరియు రోగులకు "మాత అన్న ప్రసాద వితరణ" కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మంది కి అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దాత "పెరుగు నారాయణ యాదవ్" మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అందులోను గర్భిణీ స్త్రీలకు రోగులకు అన్నదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు నారాయణ యాదవ్, గుత్తి వీర కిషోర్ యాదవ్, పాపన రాజ శేఖర్ రెడ్డి, వాగ్దాడం శివ శంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, సామాజిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ మరియు సిబ్బంది లు పాల్గొన్నారు

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జనవరి 9 ప్రజాపాలన ప్రతినిధి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 13వ వార్డులోని విగ్నేశ్వర అపార్ట్మెంట్ లో పర్యటించారు ఈ కార్య క్ర మంలో భాగంగా ఆమె మాట్లాడుతూరాష్ట్రంలో జగ న్మోహనరెడ్డి దుర్మార్గపు, చేతగాని పరిపాలనకు ము గింపు పలకాల్సిన సమయం వచ్చిందన్నారుకులాలు మతాలు ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతూ జగన్మో హన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తూ బడుగు బలహీన వర్గాలను జగన్మోహన్ రెడ్డి అణగదొక్కాడు కనీసం గుంతలు పూడ్చలేనివాడు ప్రభుత్వాన్ని నడుపుతు న్నాడన్నారునాలుగున్నర సంవత్సరాలలో జగన్మోహ న్ రెడ్డి ఉద్ధరించిందేమీ లేదన్నారుమరో మూడునెల ల్లో ప్రజల ఆశలు ఫలించబోతున్నాయన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపాలన ప్రతినిధి పోరుమామిళ్ల మండలం: కడప జిల్లా పోరుమామిళ్ల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త ఆధ్వర్యంలో మరియు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి సుందరం రెడ్డి పూత శ్రీరాములు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి చాపాటి సాయి నారాయణ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కార్పొరేట్ ఫంక్షన్ హాల్స్ కి ధీటుగా జగజ్జీవన్ రామ్ భవన్: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని బాబు జగజ్జీవన్ రామ్ భవన్ అభివృద్ధి పను లను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప రిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు రూ. 22 లక్షల అంచనా వ్యయంతో బాబు జగజ్జీవన్ రామ్ భవన్ ను కార్పొ రేట్ ఫంక్షన్ హాల్స్ ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబా టులో అధునాతన ఫంక్షన్ హాల్ గా. బాబు జగజ్జీవన్ రామ్ భవన్ ను అందుబాటులోకి తీసుకువచ్చాం. అ న్ని వర్గాల ప్రజలు శుభకార్యాలు, వేడుకలు, సాధార ణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకు నేందు కు వీలుగా 1000 మంది కెపాసిటీకి అనువుగా.. బా బు జగజ్జీవన్ రామ్ భవన్ ను తీర్చిదిద్దాంఅన్నారు అ భివృద్ధిలో ఎక్కడ రాజీ పడలేదు అన్ని వర్గాల ప్రజల కు అందుబాటులో ఫంక్షన్ హాల్ గా ఉండాలన్నదే లక్ష్యం.. ప్రజలకు మేలు చేసేందుకు మా వంతు కృషి చేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా, కౌన్సి లర్ యాకూబ్ అలీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 10, జనవరి 2024

# విద్యాభారత వైతాళికురాలు

'ఫాతిమాషేక్' ఈ మధ్య కాలంలో బాగా వినబడుతున్న ఒక ప్రముఖమైన పేరు. ఆధునిక భారతదేశ తొలి టీచర్ సావిత్రిబాయి ఫూలేతో కలిసి ఉపాధ్యాయురాలిగా, సంస్కర్తగా ఆమె పని చేశారు. ఒక్క ఫాతిమాషేక్ కాదు సామాజికంగా అనేక ఉద్యమాలు, సంస్కరణల్లో పాటుపడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ మహిళలను చరిత్రలో కనుమరుగు చేశారు. అందువల్ల భారత సమాజానికి వారి వీరోచిత పోరాటాలు, త్యాగాలు, బలాలు, చైతన్యాలు భావి తరాలకు తెలియకుండా పోయాయి. అట్లా పోవడానికి ఆధిపత్య కుల, ఆధిపత్య మత వివక్షలే కారణం. వారి చరిత్రలు అక్కడక్కడా ఆయా ప్రాంతాల్లో, స్థానిక భాషల్లో, స్థానిక చరిత్రల్లో, మట్టి పొరల్లో తవ్వి తీస్తే దొరుకుతున్నాయి. ఫాతిమాషేక్ ఆధునిక భారతదేశ తొలి ముస్లిం టీచర్ అనే విషయం సావిత్రిబాయి ఫూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు ఫూలేకి రాసిన లేఖలో బయటపడింది. ఆ లేఖను ఆసరాగా చేసుకుని బ్రిటీష్ మిషనరీ లేఖలు, రిపోర్టులు, వ్యాసాలు, ఉర్దూ పుస్తకాలు, మరాఠీ పుస్తకాలు, పత్రికలు, హిందీ పుస్తకాలు, సాహిత్యాలు, పుణె నగర స్థానిక మౌఖిక సమాచారాన్ని బట్టి జరిగిన పరిశోధనల్లో ఫాతిమాషేక్ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలియవచ్చినా ఆమె గురించిన సమాచారం లభ్యం కాలేదు. పుణె బుధవార్‌పేట్‌లో మౌఖికంగా చాలా సమాచారం ప్రచారంలో ఉందనీ, దీని ఆధారంగా ఫాతిమాషేక్ మీద విస్తృత సాహిత్యం వచ్చిందనీ పరిశోధక విశ్లేషణ. భారతదేశం భిన్న సమాజాల అస్తిత్వ దేశం. దేశానికి అన్ని సమాజాల, సమూహాల సేవ, చైతన్యాల చరిత్రలు స్ఫూర్తి కావాలి. కుల, మత, జెండర్ సామాజిక అస్తిత్వాల చరిత్రలు తెలిసినపుడే ఆయా సమూహాల మధ్య పరస్పర గౌరవం, సామరస్య, మానవీయ స్నేహాలకు బలమైన పునాదులు ఏర్పడతాయి. స్థానిక మౌఖిక సమాచారం విస్తృత వ్యాప్తిలో ఉన్నందువల్ల మహారాష్ట్ర బహుజన కులాల ఉద్యమకారులు, రచయితలు, చరిత్రకారులు, పరిశోధకులు, కళాకారులు ఎక్కడ, ఏ ఉద్యమం చేసినా సావిత్రిబాయి, జ్యోతిరావ్ ఫూలేలతో పాటు ఫాతిమాషేక్ స్మరణను ప్రస్తావించడం భాగమైనందువల్ల ఆ ఉదాత్తురాలి గురించి విశాల దేశానికి వెల్లడి అయింది. విద్యారంగంలో విస్మరించలేని కృషి చేసినందువల్లే ఫాతిమా చరిత్రను మహారాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ పాఠ్య పుస్తకం రెండవ తరగతి బాలభారతిగా పెట్టడం అనివార్యమైంది. కానీ ఫాతిమా ఒక్క ఉర్దూ వాళ్ళకే పాఠాలు చెప్పలేదు. అన్ని కులాల, మతాల వాళ్లను, మహిళలను విద్యావంతులను చేసిన గొప్ప సామాజిక అధ్యాపకురాలు. అట్లాంటి అధ్యాపకురాలిని ఉర్దూ పాఠం వరకే కుదించడం ఆమె విశాల మానవీయ చరిత్రకు అన్యాయం చేసినట్లే అవుతుంది. ఆమె చరిత్రను మరాఠీ పాఠ్యాంశాల్లోనే కాక మొత్తం భారతీయ భాషల్లోకి కూడా తేవాల్సి ఉంది. ఫాతిమాషేక్ పుణెలోని గంజిపేట్ నివాసి. ఆమె జననం జనవరి 9, 1831. వీరి కుటుంబం ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చి గంజిపేట్‌లో స్థిరపడిన చేనేత వస్త్ర వ్యాపారులు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకుని అన్న ఉస్మాన్ షేక్ ఆలనలో పెరిగింది. అణగారిన కులాలకు, మహిళలకు పాఠశాలలు పెట్టేందుకు, కులవివక్షను వ్యతిరేకిస్తున్న ఫూలే దంపతులను జ్యోతిబా తండ్రి బైటకు వెళ్లగొట్టినప్పుడు వారికి ఆశ్రయం ఇవ్వడమే గాక తమ ఇంటిలోని ఒక భాగాన్ని పాఠశాలగా ఇచ్చిన ఉదాత్తుడు ఉస్మాన్ షేక్. ఎన్నో నిషేధాల్ని ధిక్కరించి బడుగువర్గాలవారి కోసం విద్యావ్యవస్థల్ని ఏర్పాటు చేసే గొప్ప లక్ష్యాలున్న ఫూలే దంపతులకు అండగా నిలిచారు ఫాతిమా, ఆమె సోదరుడు ఉస్మాన్. అట్లనే జ్యోతిరావ్ ఫూలే చదువు మధ్యలో ఆగిపోతే, తిరిగి జ్యోతిరావ్‌ను పాఠశాలకు పంపాలని ఆయన తండ్రిని ఒప్పించి, చివరికి ఒక మంచి మిషనరీ స్కూల్లో చేర్పించిన పండితుడు, బహుభాషాకోవిదుడు గంజిపేట్ నివాసి మున్షీ గఫార్‌బేగ్. తల్లిదండ్రుల్లేని ఫాతిమా ఆమె అన్న ఉస్మాన్‌కి కూడా ఆయనే పెద్దదిక్కు. ఈయన సహకారంతోనే ఫాతిమా కుటుంబం గంజిపేటలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నది. అట్లా జ్యోతిరావ్‌కు ముస్లిం సమాజాలతో చాలా సన్నిహిత సంబంధాలున్నాయి. ఆ సంబంధాల వల్లనే ఆయన 'మానవ మహమ్మద్' అనే స్తుతి గీతం రాశారు. ఫాతిమాషేక్‌కి మరాఠీ, ఇంగ్లీషు విద్యలతో పాటు విద్యాబోధన శిక్షణ కూడా ఫూలే దంపతులే అందించారు. ఫాతిమాషేక్, సావిత్రిబాయి ఫూలేలు కలిసి అహ్మద్‌నగర్‌లో టీచర్ ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసి బాలికా పాఠశాలల్ని గొప్పగా తీర్చిదిద్దారు. ఫూలే దంపతులు బాలికలకు ప్రత్యేక పాఠశాలలను 1848లోనే పెట్టి ఇంకా అనేక పాఠశాలల్ని నడిపారు. ఆ పాఠశాలలకు అధ్యాపకులుగా ఫూలే దంపతులు ఎక్కువగా బహుజన కులాల విద్యావంతులను ప్రోత్సహించారు. బాలికల పాఠశాలలకు మగ టీచర్లుంటే తల్లిదండ్రులు తమ ఆడపిల్లల్ని పంపేవారు కాదు. అసలు ఆడపిల్లలకు 'చదువు చెరుపు' అనే భావనలో ఉండేవారు. మహిళా టీచర్లు లేరు. అట్లాంటి పరిస్థితుల్లో సావిత్రిబాయి చదువుకొని వారికి పాఠాలు చెప్పింది. ఆమె ఆదర్శంగా ఫాతిమా కూడా ఫూలే పాఠశాలలో చదువుకొని పాఠాలు చెప్పడానికి ముందుకొచ్చింది. వీరిద్దరూ అహ్మద్‌నగర్‌లోని 'మేడమ్ సింథియా ఫెరారె' మిషినరీలో పూర్తిస్థాయి ఉపాధ్యాయులుగా ప్రభుత్వ గుర్తింపు ఉన్న విద్యాసంస్థలో టీచర్ ట్రైనింగ్ చేసిన తొలి మహిళా అధ్యాపకులుగా సర్టిఫికెట్ పొందారు. అట్లా ఉపాధ్యాయ వృత్తివిద్యా శిక్షణ పొందిన తొలి ముస్లిం మహిళ ఫాతిమాషేక్. పాఠశాలకు తమ ఆడపిల్లల్ని పంపని ఇండ్లకు పోయి బాలికా విద్య ప్రాముఖ్యత, అవసరాన్ని చెప్పి, తిరిగి బాలికలను పాఠశాలకు రప్పించేవారు సావిత్రిబాయి, ఫాతిమా. దీనిని ముస్లిం సమాజాలు, మత పెద్దలు తీవ్రంగా వ్యతిరేకించేవారు, దాడులు చేసేవారు. పాఠశాలకు వెళ్ళనిచ్చేవారు కాదు. ఇంకో వైపు హిందూ అగ్రవర్ణాల నుంచి కూడా దాడులు, వ్యతిరేకతలు, అడ్డంకులెదురయ్యేవి. వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొన్నది ఫాతిమాషేక్. పరదా చాటు ఇంటి నుంచి బైటకొచ్చి ఇల్లిల్లూ తిరిగి ఇతర బాలికలతో పాటు ముస్లిం బాలికలను కూడా పాఠశాలలో చేర్పించడం ఒక ముస్లిం మహిళగా పెద్ద సాహసమే. ఎన్ని కష్టాలెదురైనా బాలికా పాఠశాలలను ధైర్యంగా కర్తవ్య దీక్షతో ఉపాధ్యాయినిగా ముందుకు నడిపారు. సావిత్రిబాయి ఆరోగ్యం బాగోలేక పుట్టింటికి పోయినపుడు... ఫాతిమా సేవలుండగా పాఠశాలలకు లోటు రాదు, ఆమెకు ఎక్కువ శ్రమ ఇస్తున్నానని జ్యోతిరావు ఫూలేకి రాసిన ఉత్తరాన్ని బట్టి ఫాతిమాషేక్ వారికి ఎంత ప్రథమురాలో అర్థం అవుతుంది. ఇదే ఫాతిమాషేక్ చరిత్రకు ఆయువు పట్టు.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# రేవంత్ సార్ మీరన్నా.. సామాజికశాస్త్రానికి విలువనివ్వండి !

సమాజంలో మానవమనుగడ గూర్చి క్లుప్తంగా వివరించేది సామాజిక శాస్త్రం. మానవుల మధ్యగల సంబంధాలు, ఆచార సాంప్ర దాయాలు, సంస్కృతీ, కట్టుబాట్లను తెలుపుతూ పరిణామక్రమంలో భాగంగా సామాజి కపరిణితి ఎలా చెందుతుంది ?ఎన్ని కొత్తవిషయాలు పుట్టుకొచ్చి సమస్యలను తలపెడుతున్నాయి ?వాటినెలా పరిష్కరించుకోవాలి ?బంధాలు, అనుబంధాల వల్ల కలిగే లాభాలేంటి ?పరిస్థితులను బట్టి మనిషియొక్క ఆలోచనా రీతిలో మార్పులెలా వస్తాయి ?వాటినెలా నియంత్రించుకోవాలి ?అసలు మనిషి మనిషిలా జీవించడానికి ఏం చేయాలి ?ఎలా చేయాలి ? అని తెలియజేసేదే సామాజికశాస్త్రం. ఈ శాస్త్రంయొక్క అవసరం సమాజంలో ప్రతిఒక్కరికి ఉంటుందనడంలో నిజంలేకపోలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం ఒక కు గ్రామంగా తయారయి యింది. పారిశ్రామీకీకరణ, ప్రైవేటీకరణ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెంది, ప్రపంచమంతటా వ్యాప్తిచెందడంతో నగరీకరణగా వించి, పల్లెలుసైతం నగరాలుగా మారిపోతున్నాయి. పరిణామక్రమంలో బాగంగా క్రమంగా ఒకప్పటి పల్లె వాతావరణం కనుమరుగవు తున్నది. దానితోపాటు ఉమ్మడికుటుంబాల స్థానంలో వ్యష్టి కుటుంబాలు వెలసి, పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వలన శ్రమవిభజన పెరిగి, మానవులు క్షణం తీరికలేకుండా యాంత్రికజీవనం గడుపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఒకప్పుడు భారతదేశం అంటేనే కట్టుబాట్లు, సంస్కృతీ, ఆచార సాంప్ర దాయాలకు పుట్టినిల్లు, ఉమ్మడి కుటుంబాలలో చిన్నప్పటినుండి పెద్దలను గౌరవించడం, ఆచార వ్యవహారాలను, నీతి కథలను, సమస్యల పరిష్కా రమార్గాలను, ఒత్తిడిలను జయించడం లాంటి వాటిని పెద్దలనుండి నేర్చుకోవడానికి దోహదపడేవి. కానీ నేడు అలాంటి పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనివించడంలేదు. యాంత్రిక జీవనవిధానంలో చిన్నకుటుంబాలు వెలసి, పుట్టిన పసిపాపలను వివిధ కేర్ సెంటర్లలో ఉంచి భార్యాభర్తలిద్దరూ పొద్దునపోయి రాత్రికొచ్చే ఉద్యోగాలు చేస్తేగానీ నాలుగు డబ్బులు వెనుకేసుకోలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు .అంతా పోటీ ప్రపంచంలా తయారయ్యి పిల్లలను సైతం పుస్తకాలను బట్టీపట్టే మిషన్ లా తయారుచేస్తూ ర్యాంకులు, మార్కులంటూ వారిపై ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులెందరో ఉన్నారు. చదువంటే సైన్స్, మ్యాథ్స్ అనేలా ఇంజనీర్స్, సాఫ్ట్ వేర్, డాక్టర్స్ లక్ష్యంగా చేసుకోని చదువులు చదవడం మూలంగా ఆర్ట్స్ లాంటి కోర్సులకు క్రమంగా ప్రాధాన్యత తగ్గుతుండటంతో క్రమంగా ఒకదాని తర్వాత మరొకటి అనేలా ఆయా కోర్సులను తీసివేయడానికి సైతం వెనుకాడటం లేదనడంలో ఎలాంటి అవాస్తవంలేదు. విద్యార్థిదశలోనే తీవ్రఒత్తిడికి లోనవుతూ, పరీక్షలలో అనుకున్నన్ని మార్కులు రాలేకపోయిన, పోటీ పరీక్షలలో సరైన ర్యాంక్ రాకపోయిన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడటం లేదు. ఉద్యోగరీత్యా ఎక్కువగా సాఫ్ట్ వేర్ కంపెనీలలో వారిచ్చిన టార్గెట్స్ సకాలంలో పూర్తిచేయలేక ఒత్తిడికి లోనవుతూ వివిధ వ్యసనాల బారినపడటం, కుటుంబంలో కలహాలొచ్చి గొడవలు, విడాకులు, పిల్లలపై చిరా



కు, చివరికి మానవ సంబంధాలకే విలువనియ్యనటువంటి పరిస్థితులను అక్కడక్కడా చూడవచ్చు. సమాజంలో నేరప్రవృత్తులు పెరగడం, యువత ఎక్కువగా వివిధ వ్యసనాల బారినపడి సంఘవ్యతిరేక పనులకు పూనుకోని అసాంఘిక చర్యలకు పాల్పడటం, సమస్యల సుడిగుండంలో మునిగి పరిష్కార మార్గాలను వెతుక్కోలేక ఆత్మహత్యలకు పాల్పడటం, రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వల్ల మనిషి ఒంటరిజీవితాలకు అల వాటు పడటం, ఒత్తిడిలను జయించలేక పలుసమస్యలను కొని తెచ్చుకోవడం, మానవ సంబంధాలను మంటగలిపే కార్యక్రమాలకు పూను కోవడం, స్వార్థపూరితంగా ఆలోచించడం లాంటి కార్యకలాపాలకు పూనుకుంటున్నారంటే చదువుకున్న చదువులో ఆ విషయాలకు సంబంధించిన సమాచారం లేకపోవడమే ప్రధానకారణమేనని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యమక్కరలేదు. ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్టస్థానం ఉండటానికి గలకారణం మనదేశంలోని సంస్కృతీ, ఆ చారసాం ప్రదాయా లు, కట్టుబాట్లు, విలువలు, జానపదరీతులు మరియు భిన్నత్వంలో ఏకత్వాన్నీ కలిగి ఉండటమే. వీటిగురించి తెలిపేదే సామాజికశాస్త్రం. సమాజ పరిణామదశలను, సమాజంలోని మానవసంబంధాలను, సమా జమనుగడను, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక అంశాల గూర్చి వివరి స్తుంది. సమాజమనుగడ సక్రమంగా, సరైనరీతిలో కొనసాగాలంటే సమాజంలోని అంతర్గత సంబంధాలు, సంస్కృతీకరణ, సామాజీకరణ, స్తరీకరణ ఏవిదంగా జరుగుతుందో తెలుపుతుంది. ప్రపంచీకరణలో భాగంగా పశ్చాత్యికరణ మూలంగా క్రమేణా మనదేశంలో ఆచారసాంప్రదాయాలు, సంస్కృతిలో మార్పులకు గురవుతుండడం మూలంగా విద్యావ్యవస్థలో సైతం సమాజశాస్త్రానికి క్రమంగా గుర్తింపు కనుమరుగవుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. రాబోయేకాలంలో మనదేశంలో పెనుమార్పులు సంభవించి పల్లె, పల్లెన పట్టణసంస్కృతీ నెలకొని రాబోయేతరానికి మనదేశ ఆచారసాంప్రదాయాలు తెలుసుకునే అవకాశం కూడా కనుమరుగవుతుందా ?అనే అనుమానం కలుగకమానదు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో పెనుమార్పులు సంభవించి, రోజుకో ఆవిష్కరణతో శారీరక శ్రమకంటే మానసిక ఆలోచనకే ఎక్కువ విలువనిస్తున్న నేటి ప్రపంచీకరణలో, టెక్నాలజీకి సంబంధించిన పలురకాల నూతనకోర్సులు పుట్టుకొచ్చిన, ఆంగ్లేయుల బారినుండి మనదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహానీయులను మరువకుండా, వారిని విద్యలో భాగంగా ప్రతిఒక్కరం నేర్చుకుంటూనే వున్నాము. అలాగే మన ఉమ్మడికుటుంబాలు, మన విలువలు, ఆచార సాంప్రదాయాలు, జానపద రీతులు, సంస్కృతిలో పలుమార్పులు సంభవించినప్పటికీ వాటివలన మనకు కలిగిన ఉపయోగం, గౌరవాన్ని రాబోయే తరాలవారికీ అందించాల్సిన ఆవశ్యకత లేదా? అందుకే మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ విషయంపై ప్రత్యేకదృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలోని మానవుల సాధక బాధకాలు, సామాజిక సమస్యల పరిష్కాం మార్గాలు, సమాజాభివృద్ధికి సంబంధించిన విషయాలను ఈ సామాజికశాస్త్రంలో భాగంగా నేర్చుకోవచ్చు. అందుకే ఈ కోర్సు సమాజాభివృద్ధికి చాలా అవసరం. గతంలో సామాజికశాస్త్రం ఇంటర్ మీడియేట్, డిగ్రీ, పీజీ స్థాయిలలో ఈ కోర్సు ప్రాధాన్యత ఉన్నప్పటికీని, నేడు మనదేశంలోని ఉత్తర భారతదేశంలో ఈ కోర్సుకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న, దక్షిణ భారతదేశంలో అంతటి ప్రాధాన్యతలేదు. మనరాష్ట్రంలోని యూనివర్సిటీలలోని కొన్నింటిలో ఉస్మానియా, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీలలో మాత్రమే పరిమితమయ్యి ఉన్నత విద్యనం దిస్తున్నాయి. ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఎక్కడకూడా దీని జాడలేదు. అందుకే ఈకోర్సు చదివేందుకు విద్యార్థులు నిరాసక్తత చూపడంలో క్రమంగా పెరుగుతున్నారంటే కారణం చదివినవారికీ ఉపాధవకాశాలు తక్కువగా ఉండటమేనని చెప్పకతప్పదు. సివిల్స్ లో సామాజికశాస్త్రం ఒక ఆప్షనల్ సబ్జెక్ట్ గా ఉండటంతో అన్నికలశాలలో సమాజశాస్త్రాన్ని బోధనాంశంగా పెట్టాలనే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. కానీ సంవత్సరాలు గడుస్తున్న ముందుకు సాగడంలేదు. అలాగే రాష్ట్రస్థాయిలో గ్రూప్స్ లాంటి పోటీపరీక్షలలో సామాజికశాస్త్రానికి సంబంధించిన పలుప్రశ్నలు అడగడం జరుగుతుంది. ఉపాధ్యాయవిద్యా కోర్సులు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్, టీచర్ ట్రైనింగ్ కోర్స్ లలో ఒక సబ్జెక్టును కేటాయించినప్పటికీ బోధనసిబ్బంది కొరతతో విద్యార్థులకు దానియొక్క ప్రాముఖ్యత తెలవకుండా పోతుందనడంలో ఎలాంటి అబద్ధంలేదు. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు, సంస్కృతీ, ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు, విలువలు, వివాహ వ్యవస్థకు సంబంధించిన అంశాలు సైతం సామాజికశాస్త్రం ద్వారా తెలుసుకోవచ్చు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే గ్రామాభివృద్ధికి సంబంధించిన పలురకాల అంశాలను అధ్యయనం చేయడానికి సామాజికశాస్త్రం తోడ్పడుతుంది. మానసిక రోగులను పరీక్షించడానికి సామాజిక శాస్త్రం ఎంతో తోడ్పడుతుంది. అంటే ప్రతి వైద్యశాలలో ఒక సామాజికశాస్త్ర నిపుణుడు ఉండాల్సిన అవసరం లేకపోలేదు. ఎంతో ఒత్తిడికి గురవుతున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులకు మానసికంగా ఉల్లాసంగా పరచడానికి సైతం ఈ శాస్త్రం ఎంతో అవసరం. పరీక్షలలో తప్పామని కొంతమంది, అనుకున్న ర్యాంక్ రాలేదని మరికొంతమంది, చదువుకోవాలనుకున్న కాలేజీలో సీటురాలేదని ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఆందోళనచెంది ఆత్మహత్యల బారినపడుతున్నారు అంటే వారికి ఈ శాస్త్రంపట్ల అవగాహన లేకపోవడమే కారణం. అందుకే ప్రతివిద్యార్థి సామాజికశాస్త్ర నైపుణ్యాన్నీ తెలుసుకునేటట్లు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవల్సిన అవసరం ఉన్నది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో అన్ని జూనియర్ కళాశాలలో, డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ కోర్సును ప్రవేశపెట్టి, సమాజం గురించి సమగ్రంగా తెలుసుకునే వీలు కల్పిస్తూ, చదివినవారికి ఉపాదావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. "ఢిల్లీకి రాజైన, తల్లికి కొడుకే "అన్నట్లుగా నేడు ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా, మనదేశ సంస్కృతిలో సైతం పెనుమార్పులు సంభవించిన, మన ఆచారాలు, కట్టుబాట్లు క్రమంగా కనుమరుగవుతున్న తరుణంలో వాటిగురించి తెలుసుకునే అవకాశాన్నీ ప్రతివిద్యార్థికి ఏదోఒక స్థాయిలో కల్పించాలి. దేశవ్యాప్తంగా ఉత్తర భారతదేశంలో ఎంతో ప్రాధాన్యతనిస్తున్నా కొన్నిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో పట్టించుకోవడం లేదన్నది వాస్తవం. అందుకే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి దానికి తగిన ప్రాధాన్యతను కల్పించడంలో బాగంగా ప్రతివిద్యార్థి చదివేవిదంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రెండు సంవత్సరాల క్రితమే యూజీసీ ఈ సబ్జెక్ట్ కు ప్రాధాన్యత కల్పించాలని మార్గదర్శకాలు జారీచేసిన, కొన్ని రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆ విషయంలో పలు సమావేశాలు నిర్వహించిన, రేపు, మాపు అంటూ పేపర్లో ప్రకటనలకే పరిమితమయ్యాయి. కానీ ఆచరణలో మాత్రం అట్టకెక్కించారని చెప్పవచ్చు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాజానికుపయోగపడే, భావితరాలకు మార్గనిర్దేశకాలు చేసే కోర్సులను గుర్తించడానికి ఒక కమిటీని వేసి, నివేదిక తెప్పించుకోని ఉపయోగపడే సాంప్రదాయకోర్సులకు జీవంపోసే కార్యక్రమాలను చేపట్టి భవిష్యత్ తరాలకు అండగా నిలవాలని, దీనికై సామాజికవేత్తలు ,విద్యావంతుల సహకారాలు కూడా అందివ్వాలని ఆశిద్దాం.

**డా. పోలం సైదులు ముదిరాజ్,**

# నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అణచలేరు

సంఘీభావంగా 'జైల్ భరో' నేడే అంగన్‌వాడీ కార్మికుల కడుపులు మాడ్చితే కాళ్ల దగ్గరకు వస్తారని జగన్ ప్రభుత్వం భ్రమించవచ్చు. కాని అంగన్‌వాడీలు ఎన్ని రోజులైనా పోరాడి విజయం సాధించి సగర్వంగా తలెత్తుకుని మాత్రమే పనిలోకి వెళతారు. దీనికి సంఘీభావంగా రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా జనవరి 9న జైల్ భరోను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలన్నీ పిలుపునిచ్చాయి. జైల్ భరోను జయప్రదం చేయాలని యావత్ కార్మిక వర్గాన్ని కోరుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా లక్షా ఐదు వేల మంది అంగన్‌వాడీలు 28 రోజుల నుంచి నిరవధిక సమ్మె సాగిస్తున్నారు. ఈ సమ్మెను ఉక్కుపాదంతో అణచాలని రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను కూడా ప్రయోగించింది. అంగన్‌వాడీ సెంటర్లు తెరుస్తాం. తాళాలు పగల గొడతాం. ఉద్యోగాల నుంచి తొలగిస్తాం. ఎస్మాను ఉపయోగించి వారెంట్ లేకుండా అరెస్టులు చేసి మూడు నెలలు జైల్లో ఉంచుతామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపుల



పర్వానికి దిగింది. మరో వైపున జీతాలు రూపాయి కూడా పెంచం. గ్రాట్యూటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా వినం అని రాష్ట్ర ప్రభుత్వం మొండి వాదనలను చేస్తున్నది. కొవ్వెక్కి సమ్మె చేస్తున్నారని పాలకపక్ష ఎమ్మెల్యేలు కొందరు నోరు పారేసుకుంటున్నారు. జనవరి 3న కలెక్టర్ ఆఫీసుల వద్ద బైఠాయింపు సందర్భంగా విజయవాడలో 1200 మంది అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టులు చేసి మహిళా నాయకులపై తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఒంటరి మహిళలైన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ క్రూరత్వం నగంగా కన్పిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించి అంగన్‌వాడీ సమ్మెను నిషేధించడమంటే ప్రజాతంత్ర హక్కులపై దాడి చేయడమే. రాష్ట్ర ప్రభుత్వం యావత్తు కార్మికవర్గాన్ని రెచ్చగొట్టే చర్య ఇది. విద్యుత్, ఆర్టీసీ లాంటి అత్యవసర రంగాలపై విధించే ఎస్మాను అన్ని రంగాలకు విస్తరించేందుకు మార్గమే అంగన్‌వాడీలపై ప్రయోగం. ఎస్మా అమలు ఉండగానే విద్యుత్తు, ఆర్టీసీలలో అనేక సార్లు సమ్మెలు సాగాయి. ఎస్మా ప్రయోగిస్తే సమ్మెలు జరగవని ప్రభుత్వం భ్రమపడవచ్చు. ఇప్పుడు అంగన్‌వాడీలు గానీ, గతంలో అనేక రంగాల్లో గాని సమ్మెలు కొనసాగాయి. అసలు సమస్యలు పరిష్కరించకుంటే ఎస్మా లాంటి నిర్బంధ బ్రహ్మాస్త్రాలు ప్రయోగించినా కార్మికవర్గం అదరదు, బెదరదు అని పాలకులు గుర్తించాలి. సమ్మె కార్మికుల ప్రాథమిక హక్కు. సమ్మెలు జరగడమంటేనే పాలకుల వైఫల్యాలకు తార్కాణం. కార్మికవర్గం ఊరికే సమ్మెలకు సిద్ధం కాదు. సమ్మెల్లో ఉండే కష్టాలు కార్మికులకు తెలుసు.

# మాల్దీవులకు మోడీ మార్క్... షాక్

మోదీనా.. మజాకా.. మన టూరిజం మీద బతుకుతూ.. మాల్దీవులు ఎగిరెగిరి పడింది. చైనా అండ చూసుకుని మనపైనే తొడకొడదామని ప్రయత్నించి దెబ్బతింది. ఇప్పుడు కొట్టడానికి తొడ కాదు.. చేతిలో తడే లేకుండా పోయే ప్రమాదం ఎదురైంది. అది బతికేదే టూరిజం మీద. అలాంటిది మన ప్రధాని లక్షద్వీప్ పర్యటన విషయంలో కుప్పిగంతులు వేసి.. పిచ్చిపిచ్చి ప్రేలాపనలు చేస్తే ఇండియన్స్ ఊరుకుంటారా? ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. దెబ్బకు విలవిలలాడిపోతోంది. ఎక్కడ మనవాళ్లు వాళ్ల దేశానికి రారో అని భయపడుతోంది. అయినా మాట్లాడే ముందే.. కాస్త ముందూ వెనకా చూసుకోవాలి. నోరు దాటితే ఊరు దాటుతుంది అని తెలియదా? అందుకే మాల్దీవుల పాలకుల పరిస్థితి? ఎలా ఉందంటే.. మనవెూ సామెత చెబుతాం చూడండి.. కుడితిలో పడ్డ ఎలుక అన్న చందంగా మారిపోయింది. అందుకే మాల్దీవులు బైకాట్ అంటూ గూగుల్ లో ట్రెండ్ అవుతోంది. ఇండియన్స్ దెబ్బ అలా ఉంటుంది మరి.మాల్దీవుల వార్షిక ఆదాయం దాదాపు రూ.29 వేల కోట్లు ఉంటుంది. ఆ చిన్న దేశానికి అది ఓకే. కానీ ఏటేటా పెరుగుతున్న సముద్రమట్టాన్ని చూసి భయపడే ఆ దేశం.. ఇప్పుడు చైనా అండ చూసుకుని మనపైనే బుసలు కొట్టడానికి ప్రయత్నించింది. ఈ మధ్య ప్రధాని నరేంద్రమోదీ.. మన కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకటైన లక్షద్వీప్ కు వెళ్లారు. అక్కడే సముద్రపు ఒడ్డున కాసేపు కలియదిరిగారు. స్నార్కెలింగ్ కూడా చేశారు. దానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. అందుకే సాహస యాత్రను కోరుకునే వారు తమ లిస్ట్ లో లక్షద్వీప్ ను కూడా కలపుకోమని చెప్పారు. ప్రధాని స్థాయి వ్యక్తి అలా చెప్పారంటే కేవలం సరదా కోసమో, సంతోషం కోసమో కాదు.. దాని వెనుక మాస్టర్ స్ట్రాటజీ ఉంటుంది కదా. దానిని అర్థం చేసుకోని మాల్దీవుల మంత్రులు.. మోదీ పర్యటనపై పిచ్చి ప్రేలాపనలతో విరుచుకుపడ్డారుమాల్దీవుల యూత్ ఎంపవర్‌మెంట్ డిప్యూటీ మంత్రి మరియం షియునా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఆమెకు తగిన శాస్తి జరిగింది. లక్షద్వీప్ లో ప్రధాని మోదీ ఉన్న ఒక వీడియోను ఉద్దేశిస్తూ.. అనుచితంగా కామెంట్ చేశారు. దీనిపై భారత్ లో వివిధ వర్గాలు భగ్గుమన్నాయి. బాలీవుడ్ కూడా తీవ్రంగానే స్పందించింది. అక్షయకుమార్ అయితే మన దీవుల్లో పర్యటించి.. మన టూరిజాన్ని సపోర్ట్ చేద్దామని చెప్పేశారు. లక్షద్వీప్ లో మోదీ పర్యటించడం బాగుందని.. అలాంటి పర్యాటక ప్రదేశాలు మన దేశంలో ఉన్నాయంటూ సల్మాన్ అన్నారు. సెలబ్రెటీలు కూడా ఈ



స్థాయిలో స్పందించేసరికీ ఒక్కసారిగా అందరి దృష్టి మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై పడింది. నెటిజన్లు అయితే మాల్దీవుల మంత్రుల కామెంట్స్ పై విరుచుకుపడ్డారు. తాము ఆ దేశానికి వెళ్లాలనుకుని హోటళ్లు బుక్ చేసుకున్నామని వాటిని వెంటనే క్యాన్సిల్ చేస్తున్నామని చెప్పారు.భారత్ నుంచి ఈ స్థాయిలో రెస్పాన్స్ వచ్చేసరికీ మాల్దీవుల సర్కార్ కాళ్ల కింద భూమి కంపించినట్లయింది. ఓరి నాయనో.. ఇదెక్కడ తమ కొంపముంచుతుందో అని భయపడింది. అందుకే జరిగిన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేసింది. మరియం వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమంటూ చెప్పింది. ప్రభుత్వానికి వాటితో ఎలాంటి సంబంధం లేదంటూ ఆ మంత్రిపై సస్పెన్షన్ వేటు వేసింది. మరియంతోపాటు ఇతర మంత్రులు మల్షా షరీఫ్, మజీద్ ను సస్పెండ్ చేసింది. చేసిన తప్పును సస్పెన్షన్ ఆర్డర్ తో కడిగేయాలనుకున్నా దానికి సాధ్యం కావడం లేదు.మాల్దీవుల టూరిజాన్ని మన పర్యాటకంతో పోలుస్తూ మంత్రులు చేసిన వ్యాఖ్యలను నిజంగా ఖండించాల్సిందే. వాళ్ల దేశం వాళ్లకు గొప్ప అయితే మన దేశం మనకు చాలా చాలా గొప్ప. అందుకే మరియం షియునా వ్యాఖ్యలపై మన దేశం కూడా తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఈమధ్య మాల్దీవులు తోక జాడిస్తున్నట్టే కనిపిస్తోంది. కిందటేడాది నవంబర్ లో అక్కడ అధ్యక్ష పదవిని మొహమ్మద్ ముయిజ్జూ చేపట్టారు. అప్పటి నుంచి దాని వాయిస్ లో తేడా వచ్చింది. అప్పటివరకూ ఇండియా ఫస్ట్ నినాదం, విధానం కాస్తా మారిపోయింది. చైనాపై ప్రేమను పెంచుకుంది. మాల్దీవులు.. హిందూ మహాసముద్రంలో కాస్త వ్యూహాత్మక ప్రాంతంలో ఉంటాయి. అందుకే మనపై దాడి చేసేందుకు వీలుగా ఉంటుందని? చైనా దానికి సపోర్ట్ ఇస్తోంది. అంతే.. డ్రాగన్ అండదండలు చూసుకుని ఇప్పుడది రెచ్చిపోతోంది. మాల్దీవులతో పోలిస్తే మన లక్షద్వీప్ ఆదాయం తక్కువే ఉండొచ్చు. పర్యాటకంగా అంత అభివృద్ధి లేకపోవచ్చు. కానీ మోదీ అక్కడికి వెళ్లిన తరువాత చాలామంది గూగుల్ లో దాని గురించి వెదికారు. మాల్దీవుల రాజధాని మాలేలో ఆర్ఓ ప్లాంట్ ఫెయిలవ్వడంతో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఒక్క నీటి చుక్క దొరికితే చాలు అన్నంత దారుణంగా పరిస్థితి నెలకొంది. నగరం ప్రజల్లో భయాందోళనలతో నిండిపోయింది. అప్పుడు మాల్దీవులు భారత ప్రభుత్వాన్ని సహాయం కోరింది. ఆ సమయంలో విదేశాంగ మంత్రిగా సుష్మా స్వరాజ్, విదేశాంగ కార్యదర్శి జైశంకర్. ఆపదలో ఉన్నవారికి తక్షణ సాయం అందించడంలో ముందుండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న సుష్మా స్వరాజ్ మాల్దీవుల విషయంలో కూడా తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రధాని మోడీతో మాట్లాడి మాల్దీవులకు సాయం అందేలా చూశారు.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం మాలే నగరానికి రోజూ 100 టన్నుల తాగునీరు అవసరమవుతుంది. అక్కడికి సహాయాన్ని పంపే బాధ్యతను భారత వైమానిక దళానికి అప్పగించారు. భారత వైమానిక దళం మూడు సి–'17, మూడు ఐఎల్ –76 విమానాలను మోహరించింది. ప్యాక్ చేసిన నీటిని ఢిల్లీ నుంచి అరక్కోణం, అక్కడి నుంచి మాలేకు పంపించారు. సెప్టెంబరు 5వ తేదీ నుంచి 7 వ తేదీ మధ్య ఆర్మీ విమానం ద్వారా 374 టన్నుల తాగునీటిని మాలేకు8 రవాణా చేసింది.ఆపరేషన్ నీరు మాత్రమే కాదు.. భారతదేశం చాలా సందర్భాలలో మాల్దీవులకు సహాయం అందించింది., కోవిడ్ సమయంలో భారతదేశం ఆపరేషన్ సంజీవని నిర్వహించింది. మాల్దీవుల ప్రభుత్వ అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వం ఔషధాలను, అవసరమైన వైద్య వస్తువులను రవాణా విమానం సి––130 ద్వారా మాల్దీవులకు రవాణా చేసింది. ఇది మాత్రమే కాదు, ఇంతకుముందు భారతీయ సైన్యం వైరల్ టెస్ట్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి 14 మంది సభ్యుల వైద్య బృందాన్ని మాల్దీవులకు పంపింది. భారత ప్రభుత్వం మాల్దీవులకు 5.5 టన్నుల అవసరమైన మందులను బహుమతిగా ఇచ్చింది.3 నవంబర్ 1988న ఆక్రమణదారులు మాల్దీవుల రాజధాని మాలే వీధుల్లోకి చేరుకున్నప్పుడు అక్కడి ప్రభుత్వం భారతదేశం నుండి సహాయం కోరింది. మాల్దీవులలో తిరుగుబాటు ప్రయత్నం ప్రారంభమైనప్పుడు ఆపరేషన్ కాక్టస్ అర్ధరాత్రి ప్రారంభమైంది. భారత ప్రభుత్వం భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్–76, ఏఎన్–2, ఏఎన్–32లను మాల్దీవులకు పంపింది. అదే సమయంలో, చుట్టుపక్కల ద్వీపాలు ఐఏఎఫ్ మిరాజ్ 2000ల ద్వారా పర్యవేక్షిస్తునే ఉన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఈ ఆపరేషన్ తో ప్రపంచానికి భారత వైమానిక దళంలోని ఎయిర్‌లిఫ్ట్ సామర్థ్యాన్ని సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఇవి మాత్రమే కాదు అనేక సందర్భాలలో భారత ప్రభుత్వం మాల్దీవులకు సహాయం పంపింది. కష్ట సమయాల్లో అండగా నిలిచింది.ఢిల్లీ నుంచి లక్ష ద్వీప్ కు ఎలా చేరుకోవాలి.. లక్ష ద్వీప్ కు ఎలా వెళ్లాలి.. లక్షద్వీప్ కు ఫ్లైట్ లో ఎలా వెళ్లాలి..ఇలా వివిధ రకాలుగా సెర్చ్ చేశారు. మొత్తానికి మోదీ టూర్ తో లక్షద్వీప్ దశ మారనుంది. అదే సమయంలో నోరు జారిన మాల్దీవులకు మాడు పగిలింది.

## అరెస్టులు, బెదిరింపులు, నిర్బంధాలతో సమ్మె పోరాటాన్ని ఆపలేరు



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: 9వ తేది మంగళవారం నాడు మున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 15వ రోజులో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయము వద్ద సంకెళ్లతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ పట్టణ ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి... మంత్రుల కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలని,లేనియెడల ఆందోళనలు ఉధృతం అవుతాయని,కార్మిక సమ్మెను సకాలంలో పరిష్కరించకపోగా ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం శోచనీయమని,అరెస్టులు, బెదిరింపులు, నిర్బంధాలతో కార్మికుల సమ్మె పోరాటం ఆగదని, ముఖ్యమంత్రి గారు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట తప్పారని, సమ్మె వలన ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఒకవైపు కరోనా విస్తరిస్తోందని, ప్రజారోగ్యం క్షీణిస్తోందని, పట్టణాలు మురికి కంపు కొడుతూ డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నా ప్రభుత్వానికి చలనం లేదని, కార్మికులపై నెపం నెట్టి తప్పుకోవాలని ముఖ్యమంత్రి చూస్తున్నారని, కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, సమ్మెను సకాలంలో పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఆందోళన విస్తృతం అవుతుందని,వామపక్షాలు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు రంగంలో దిగుతాయని, ప్రజా మద్దతును కూడగడతాయని దాని ఫలితం ప్రభుత్వం అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు జీవి రమణారెడ్డి, సిఐటియు పట్టణ యూనియన్ పట్టణ అధ్యక్షుడు శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు హరి, ఉపాధ్యక్షులు దేవమ్మ, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, కోశాధికారి శివకుమార్, కార్యదర్శులు సత్యరాజు,పాలయ్య, ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, రామయ్య, కిరణ్, పెంచల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనేది సీఎం జగన్ లక్ష్యం

**మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి**



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి : జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమం మంగళవారం బ్రహ్మంగారిమఠం మండలం డి. నేలటూరు సచివాలయం వద్ద ఎంపీడీవో వెంగముని రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. డి. నేలటూరులో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి. హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఉన్న వారిని వైద్య శిబిరాలు వద్దకు తీసుకురావడం ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు, మెరుగైన వైద్యం అవసరం ఉన్న వారిని పెద్ద ఆసుపత్రులకు పంపించి ఉచితంగా వైద్యం అందెల చేయడం ఈ కార్యక్రమంలో ఒక భాగమని ఆయన వెల్లడించారు రోగి పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్య మిత్ర ఏఎన్ఎం పర్యవేక్షణలో ఉంటుందని చెప్పారు, ఇలాంటి గొప్ప కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఒక్క ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే చేస్తుందని తెలిపారు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా వేగంగా అందించాలని గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తుండడం వల్లే వైద్య ఆరోగ్య రంగంలో కనీవినీ ఎరగని సంస్కారాలను ప్రవేశపెట్టారని శంకర్ రెడ్డి చెప్పారు. అనంతరం రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలను ఆయన పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ మల్లేష్, సర్పంచ్ భార్గవి తండ్రి సుబ్బరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# కల్యాణదుర్గం వైఎస్ఆర్‌సీపీలో టెన్షన్

అనంతపురం, జనవరి 9,:అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీలో నేతల మార్పులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు జాబితాలను విడుదల చేశారు. ఇందులో అనంతపురం జిల్లాలోనూ ఎమ్మెల్యేల మార్పులు చోటుచేసుకున్నాయి. స్త్రీ శిశు శాఖ సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంకు.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంకు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ను నియమించారు. ఒకే పార్టీలో ఉన్నప్పటికీ రాజకీయంగా వీరిద్దరూ ఎడమొహం, పెడమొహంగా ఉండేవారు. అనంతపురం ఎంపీ రంగయ్య, కల్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషాశ్రీచరణ్‌లకు రాజకీయంగా వివాదాలున్నాయి. ఇద్దరు ఒకే పార్టీ అయిన మంత్రి ఉష శ్రీ చరణ్ కు ఎంపీ తలారి రంగయ్య కు సరిపోయేది కాదు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో రెండు వర్గాలుగా నేతలు కార్యకర్తలు గతంలో విడిపోయారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తూ ఉండడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపు లక్ష్యంగా నియోజకవర్గ నేతలను



మారుస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి మంత్రి ఉషశ్రీ చరణ్ తప్పించి అనంతపురం ఎంపీ రంగయ్యకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి మంచి పట్టు ఉన్న నియోజకవర్గం. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా కళ్యాణ్ దుర్గం ప్రజలు వైఎస్ఆర్సిపి పార్టీకి పట్టం కట్టారు. ఇక్కడి నుంచి మంత్రి ఉష శ్రీ చరణ్ ను భారీ మెజార్టీతో గెలిపించారు. ఈ నియోజకవర్గంలో కురుబలు, బోయ లు ఎక్కువగా ఉంటారు. నియోజకవర్గంలో మంత్రి ఉషశ్రీ చరణ్ కు వ్యతిరేకత ఎక్కువగానే ఉంది. ముఖ్యమంత్రి సర్వేలలో ఈ సారి టికెట్ ఉషశ్రీకే కేటాయిస్తే గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలింది. దీంతో బోయ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో అదే సామాజిక వర్గానికి చెందిన అనంతపురం ఎంపీ తలారి రంగయ్య కు అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసిన రెండో జాబితాలో కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం ఇన్చార్జిగా తలారి రంగయ్యను అవకాశం కల్పించారు. మొదటి నుంచే తలారి రంగయ్య కళ్యాణదుర్గం నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతపురం పార్లమెంటు పరిధిలోని ఏ నియోజకవర్గంలోనూ ఏ ఎమ్మెల్యే తోను వివాదాల లేకుండా అందర్నీ కలుపుకొని రాజకీయం చే?సవారు. ఒక్క కళ్యాణదుర్గం నియోజకవర్గం లో మాత్రమే ఎంపీ రంగయ్య వర్గం మంత్రి ఉషశ్రీ వర్గం అని నేతలు కార్యకర్తలు విడిపోయారు. ఒకానొక సందర్భంలో ఇరువర్గాలు ఒకరికి తెలియకుండా ఒకరు రహస్య సమావేశాలు కూడా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం నియోజకవర్గ బాధ్యతలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనంతపురం ఎంపీ తలారి రంగయ్య కు అప్పగించడంతో మంత్రి ఉషశ్రీ చరణ్ వర్గం రంగయ్యకు సహకరిస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది. పార్టీ గెలవాలంటే నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని పోవాల్సి ఉంటుంది. తనకు వ్యతిరేక వర్గంగా పనిచేసిన నేతలను ఎంపీ రంగయ్య ఇప్పటికే పిలిపించుకొని మాట్లాడినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆ సమావేశాల్లో ఎంపీ రంగయ్య నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.ఇక్కడ వర్గాలు ముఖ్యం కాదు.. వచ్చె ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయలని నియోజకవర్గ సమన్వయకర్త అనంతపురం ఎంపి తలరి రంగయ్య నాయకులను, కార్యకర్తలను మండలాల వారిగా కలుపుకోని ముందుకు సాగుతున్నారు. పైకి అందరూ ఒక్కటిగా ఉంటున్నప్పటికీ అంతర్గతంగా వీరు రంగయ్యకు సహకరిస్తారా లేక రంగయ్య కు వ్యతిరేక వర్గంగానే కొనసాగుతారా అన్నది తెలియాల్సి ఉంది.

## ఎస్మా ప్రయోగం దుర్మార్గపు చర్య: తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జనవరి 9 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో గత 29 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్నటువంటి దీక్షకు స్థానిక తెదేపా శ్రేణులతో క లిసి మంగళవారం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సంఘీభా వం తెలిపి అంగన్వాడీ కార్యకర్తలతో పాటు క ళ్ళకు నల్ల రిబ్బెనలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తాతయ్య గారు మాట్లాడుతూఅంకిత భావంతో పని చేసే అంగన్వాడీల సమస్యలు తీర్చక పోగా వారిపై ఎస్మా ప్రయోగించడం ముఖ్యమంత్రి కి సరికాదన్నారు.న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చాలని ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గట్టీడి దుర్గా ప్రసాద్, సంక వెంకట్రావు,పితాని శ్రీనాథ్, సోమాల వెం కట్, నామ శ్రీనివాసరావు, ఈగ వెంకటేశ్వరరావు, ఉ మా తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ముల పొలిటికల్ వార్





శ్రీకాకుళం, జనవరి 9,:ఏపీలో ఎన్నికలు దగ్గరలో ఉండడంతో అధికార పార్టీ వైసీపీ టికెట్లను ఎవరికి ఇవ్వాలి అన్న దాని మీద తీవ్ర కసరత్తు చేస్తోన్న సంగతి తెలిసింది. రాజకీయ నేతలు తమ వలసలను పెంచుకోవడంతో పాటు ప్రత్యర్థిని బలహీన పరచడానికి ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఈ క్రమంలో టీడీపీకి చెక్ పెట్టేందుకు అధికార పార్టీ వైసీపీ వ్యూహానికి పదునుపెట్టింది. టీడీపీ సీనియర్ నేత అన్న అయ్యన్న పాత్రుడిపై పోటీకి తమ్ముడు సన్యాసిపాత్రుడిని రంగంలోకి దింపనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపధ్యంలో అన్నదమ్ముల పొలిటికల్ వార్ కు వేదిక కానుంది నర్సీపట్నం. 2019 ఎన్నికల అనంతరం వైసీపీలో చేరారు అయ్యన్న సోదరుడు చింతకాయల సన్యాసిపాత్రుడు. వచ్చే ఎన్నికల్లో అయ్యన్నను ఎదుర్కునేందుకు సన్యాసిపాతృడే బలమైన అభ్యర్థిగా బావించిన జగన్..సిట్టింగ్ ఎమ్మెల్యే ఉమా శంకర గణేష్ ను పక్కన పెట్టాలని బావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడో విడత జాబితాలో నర్సీపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ ఇంచార్జిగా సన్యాసిపాత్రుడిని ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. టీడీపీ నేత అయ్యన్నకు తమ్ముడు సన్యాసిపాత్రుడు అయితేనే గట్టి పోటి అని అధిష్టానం భావిస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే గణేష్ కు సౌమ్యుడిగా పేరు ఉన్నప్పట్టికి అయ్యన్నకు మాటకు మాట సమధానం చెప్పే కెపాసిటీ సన్యాసిపాత్రుడికి ఉందని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలో సన్యాసిపాత్రుడి భార్యకి డీసీసీబీ చైర్మన్ పదవి ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం.ఎమ్మెల్యే గణేష్ టాలీవుడ్ సీనియర్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ స్వయనా తమ్ముడు. 2019 ఎన్నికల్లో టీడీపీ సీనియర్ నేత అయ్యన్నను ఓడించి ఎమ్మెల్యేగా గెలిచారు. మరి అలాంటి వ్యక్తిని ఇప్పుడు పక్కన పెట్టడం ప్రభుత్వానికి ప్లస్ అవుతుందా? లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే గణేష్ ఇందుకు ఒప్పుకుంటారా? అనేది కూడా తేలాల్సి ఉంది. మరోవైపు ఎలాగైనా సిట్టింగ్ ఎమ్మెల్యే కు నచ్చ జెప్పి సన్యాసిపాత్రుడికి టికెట్ ఇచ్చే ప్లాన్ చేస్తున్నారు వైసీపీ పెద్దలు. చూడాలి మరి..టికెట్ అయ్యన్న తమ్ముడికి ఇస్తారా? లేదంటే నిర్ణయం మార్చుకుంటారా అనేది క్లారిటీ రావాలి.మాజీ మంత్రి అయ్యన్న మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై హాట్ కామెంట్స్ చేశారు. జగన్ బలవంతంగా అభ్యర్థులను మార్చుతున్నాడని.. చెత్త ఎక్కడున్నా చెత్తే అని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే షర్మిల కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఆమె వలన టీడీపీకి లాభం వైసీపీకి నష్టం అంటూ వ్యాఖ్యనించారు.10 శాతం ఓట్లు చీలినా వైసీపీ భూస్థాపితం అవుతుందని షాకింగ్ కామెంట్స్ చేశారు.

# బెజవాడ ఎంపీపై త్రిముఖ పోరు..!

విజయవాడ, జనవరి 9,: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు తోడు పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలు కూడా ఉండటంతో ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాయి. కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో విజయం దిశగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన విజయవాడ లోక్ సభ స్థానం కోసం తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో బలపడుతుందగా, కాంగ్రెస్ పార్టీ సైతం విజయవాడ లోక్ సభపై కన్నేసింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు వైఎస్ షర్మిల రాకతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఏపీలో పూర్వ వైభవం సాధిస్తామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. పార్టీ విజయం సాదించాలని చూస్తుంది. ఇక ఈ సారి విజయవాడ లోక్ సభ స్థానం పైన ఆసక్తి కనిపిస్తోంది. టీడీపీ నుంచి ముగ్గురు పేర్లు రేసులో ఉన్నాయి. వైసీపీ నుంచి గతంలో పోటీ చేసిన అభ్యర్ధి కూడా టీడీపీ ఆశావాహుల జాబితాలో చేరిపోయారు. వైసీపీ కొత్త లెక్కలు తెర మీదకు తెస్తోంది. దీంతో, కీలకమైన విజయవాడ లోక్ సభలో బరిలో నిలచేదెవరనేది ఉత్కంఠ పెంచుతోంది.బెజవాడ రాజకీయా లు ఎప్పుడూ యుద్ధ వాతావరణాన్నే తలపిస్తుంటాయి. రాజకీయం పుట్టిందే విజయవాడ లోనా అన్నట్లు ఉంటాయి. మలుపుల మీద మలుపు, షాకుల మీద షాకులు ఉండేదే విజయవాడ రాజకీయం. అధికార పక్షం, విపక్షం అని రాజకీయం ఎక్కడైనా రెండువైపుల ఉంటుంది. బెజవాడ లో అలాంటి లెక్కలు ఉండవు. అలాంటి విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే.. రాజకీయం రగులుతోంది. వైసీపీ, టీడీపీ మధ్య చిన్నపాటి యుద్ధమే కనిపిస్తోంది. ఇక సందిట్లో సడేమియాలా దూసుకు వస్తోంది కాంగ్రెస్ పార్టీ.మారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరుగుతోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో నడుస్తున్న నేతలు పార్టీ టికెట్ రేసులో ముందున్నారు. ప్రధానంగా కాపు వర్గానికి చెందిన నరహరిశెట్టి నరసింహారావు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రజలకు దగ్గర ఉంటూ ఎన్నో సేవా కార్యక్ర మాలు చేస్తున్నారన్న పేరుంది. కార్మికుల వెంట ఉండే సీనియర్ నాయకులు, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున విజయవాడ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి,15వేల ఓట్ల తేడాతో వైసీపీ పార్టీ చెందిన పీవీపీ వర ప్రసాద్ చేతిలో ఓడిపోయారు. ఇక ఈసారి కూడా తనకే టికెట్ దక్కుతుందన్న విశ్వాసంతో ఉన్నారు. ఇక ప్రముఖంగా వినిపిస్తున్న మరో పేరు కమ్మ వర్గానికి చెందిన సుంకర పద్మ శ్రీ. ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యహరిస్తూ కార్మికుడి కష్టాన్ని గుర్తించి ప్రజల వెంట ఉంటున్నారు. రాజధాని రైతులకు తోడుగా, అంగన్వాడీ, మున్సిపల్ కార్మిక సంఘాల సమ్మెలలో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహిళా సీనియర్ నాయకురాలుగా పేరు సంపాదించారు. ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో తనకే టికెట్ దక్కుతుందన్న ధీమాతో ఉన్నారు పద్మశ్రీ.గత 15 సంవత్సరాలుగా విజయవాడ లోక్ సభ స్థానాన్ని కమ్మ వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు భర్తీ చేస్తున్నారు. అయితే, విజయవాడ రాజకీయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా అదే బాటలో నడుస్తుందా అన్న చర్చ మొదలవుతోంది. వచ్చే లోక్ సభ స్థానానికి కమ్మ వర్గానికి చెందిన సుంకర పద్మ శ్రీను నిలపెడతారా..? లేదంటే అధిక ఓటర్లు కలిగిన కాపు వర్గానికి చెందిన సీనియర్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావుకు టికెట్ కేటాయిస్తారా..? కాంగ్రెస్ అధిష్టానం చూపు ఎవరి వైపు..? అన్నదీ ఆసక్తికరంగా మారింది.

# వేటుకు వేళాయెరా...!

విజయవాడ, జనవరి 9, :పార్టీని ధిక్కరించిన వారిని ఉపేక్షించకూడదని వైసీపీ నిర్ణయించుకుంది. చర్యలు తీసుకోవడం లేదన్న కారణంగా ఫిరాయింపులు ఎక్కువ అవుతూండటంతో అనర్హతా వేటు వేస్తామని అందులో సందేహం లేదని సంకేతాలు పంపాలనుకుంటున్నారు. ఇందులో భాగంగా గతంలో పార్టీకి దూరం అయిన నలుగురు ఎమ్మెల్యేలు, ఇటీవల పార్టీకి గుడ్ బై చెప్పిన ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేయాలని స్పీకర్, మండలి చైర్మన్‌లకు ఫిర్యాదు చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి గతంలో పార్టీని ధిక్కరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటేశారని సజ్జల ఆరోపించారు. అప్పట్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. కనీ అప్పట్లో అనర్హతా వేట వేయలేదు. అప్పట్లో అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయనో.. లేకపోతే సాంకేతికంగా అనర్హతా వేటు చెల్లదన్న అనుమానం కారణంగానో లైట్ తీసుకున్నారని చెబుతున్నారు. ఇప్పుడు ఆ నలుగురిపై అనర్హతా వేటు వేయలని స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. అయితే ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హతా వేట వేయాలంటే.. స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఆ నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేలపై వేటు వేయలేరన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో ఈ నలుగురిపైనే ఎందుకని.. టీడీపీ నుంచి వైసీపీలో చేరిన నలుగురు ఎమ్మెల్యేలు నేరుగా వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారని చెబుతున్నారు. మరి వారిపై ఎందుకు అనర్హతా వేటు వేయరని ప్రశ్నలు వస్తాయి. అయితే ఇప్పుడు ఆ నలుగురి గురించి పక్కన పెట్టి.. వైసీపీని ధిక్కరించిన వారిపైనే అనర్హతా వేటుకు సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఇద్దరు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయించారు. శాసనసభ్యులు కోటాలో ఎన్నికయిన వంశీకృష్ణ యాదవ్ తో పాటు సి. రామచంద్రయ్య కూడా పార్టీని వీడారు. ఒకరు జనసేనలో మరొకరు.. టీడీపీలో చేరిపోయారు. వారికి తలా మూడేళ్ల వరకూ పదవి కాలం ఉంది. వీరిపైనా అనర్హతా వేటు వేయాలని మండలి చైర్మన్ కు వైసీపీ ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేపై అనర్హతా వేటు వేసినా ..వేయకపోయినా ఒకటే. ఎందుకంటే.. మరో నెలన్నర రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది కాబట్టి.. ఆ ఎమ్మెల్యేలకు పోయేదేమీ ఉండదు. అయితే ఎమ్మెల్సీలపై అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. అవి కొత్త అసెంబ్లీ ఏర్పడిన తర్వాతనే వచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో వచ్చే ఫలితాలను బట్టి ఆ సీట్లు భర్తీ చేయాల్సి ఉంటుంది.

# పేదింట సంతోషం నింపడానికే మోడీ ప్రభుత్వం కృషి: కేంద్ర మంత్రి శ్రీపాద యశో నాయక్

ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : ప్రతి పేదకు కూడు, గూడు, గుడ్డ సమకూర్చి భారత దేశాన్ని అత్యున్నత పథంవైపు పయనింపచేయడానికి మోడీ నాయకత్వం లోని భారత ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కేంద్ర పర్యాటక, పోర్టుల శాఖామాత్యులు శ్రీపాద యశో నాయక్ అన్నారు. వికసిత భారత సంకల్ప యాత్ర లో భాగంగా మంగళవారం గుడ్లవల్లేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో గుడివాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ డి. సురేంద్ర బాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర పర్యాటక శాఖామాత్యులు శ్రీపాద యశో నాయక్ మట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చిత్తశుద్ధితో గిరిజన సమాజ గౌరవంలో 910 కోట్ల ఉపకార వేతనాలు, పేదల, మహిళలకు కనీ సదుపాయాలకు 5.12 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 9.29 లక్షల పిఎంఎవై ఇళ్ళ నిర్మాణం, 67




లక్షల మంచినీటి కుళాయిలు అందించామన్నారు. అలాగే మహిళా సాధికారత, ఆయుష్మాన్ ఆరోగ్య భారత్, అణగారిన వర్గాల సామాజిక భద్రత, రైతు భరోసా తదితరాలకు గడచిన 9 సంవత్సరాలలో 5.85 లక్షల కోట్లు నిధులు యిచ్చి మా మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందించామన్నారు. 3992 కి.మీ.ల జాతీయ రహదారుల నిర్మాణం, 96.05 కోట్లతో విశాఖపట్నం విహారనౌకా టెర్మినల్, 152 కోట్లతో పర్యాటక అభివృద్ధి చేసామన్నారు. వీటన్నింటికీ లబ్ధిదారులు మీముందు చెప్పిన అనుభవాలే తార్కాణమన్నారు. తొలుత బిజెపి నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకగా, అనంతరం ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, లబ్ధిదారులు, సేవలతో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్ళను కేంద్ర మంత్రి శ్రీపాద యశో నాయక్ సందర్శించి అభినందించారు. తదుపరి డ్రోన్ సాంకేతికతతో ఎరువులు, పురుగుమందులు చల్లడాన్ని వీక్షించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేసి, సాంస్కృతిక మరియు క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి రామచంద్రుడు, గుడివాడ ఆర్డీవో పి పద్మావతి కేంద్ర ప్రభుత్వ పథకాలు, సద్వినియోగం చేసిన వివరాలను ధన్యవాదాలు తెలియచేసారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ రాజబాబు, నాయకులు దిలీప్, అర్జున్ తదితరులు పాల్గొనగా, ఎండివో శ్రీనివాస్, ఎంఆర్వో రెహ్మాన్ మస్తాన్, ఇవోపిఆర్డీ దిలీప్, ఆర్ఐ షకీలా, ఎంఇవో గోపాలరావు, ఎవో సునీల్, విద్యుత్ ఎఇ సుబ్బారెడ్డి, నరసింహారావు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వీఆర్వో లు, వాలంటీర్లు తదితరులు ఎస్ఐ సత్యనారాయణ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# అయోధ్య నిర్మాణంతో ఎల్ అండ్ టీ...

ముంబై, జనవరి 9,: ఒకటి కాదు రెండు కాదు దాదాపు 500 సంవత్సరాల నిరీక్షణ. చాలా ప్రభుత్వాలు మారాయి. కోర్టుల్లో ఏళ్ళకొద్దీ కేసులు నడిచాయి. చివరికి రాముడు జన్మించిన భూమిలో రామ మందిర నిర్మాణానికి అడు గులు పడ్డాయి. ఫలితంగా వందల ఏళ్ల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. అయితే ఈ రామ మందిరం నిర్మాణం కోసం జాతి యావత్తు మొత్తం ముందుకు వచ్చింది. మతాలతో సంబంధం లేకుండా రామ మందిర నిర్మాణం కోసం విరాళం ఇచ్చింది. ఏ ప్రభుత్వం ప్రమేయం లేకుండానే రామ మ ందిర నిర్మాణం సహకారం అ యింది. రాముడు జన్మించిన భూ మిలో రాముడికి ఒక కోవెల నిర్మితమైంది. ప్రపంచమే అబ్బుర పడే విధంగా ఈ రామ మందిర నిర్మా ణం జరిగింది. పూర్తి భారతీయ వా స్తు కళ శిల్పరీతులతో ఈ మందిర నిర్మాణం పూర్తయింది.



అయితే ఈ మందిర నిర్మాణానికి సంబంధించి ఇప్పుడు ఒక ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చర్చనీ యాం శంగా మారింది.రామ మందిరాన్ని దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి నిర్మిస్తోంది. తెలంగాణలోని ప్రఖ్యాత సైబరాబాద్ ఐటీ టవర్స్ ను ఈ సంస్థ నిర్మించింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను కూడా ఈ సంస్థ పూర్తి చేసింది. ఢిల్లీలోని లోటస్ టెంపుల్, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ.. వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ఈ సంస్థ పూర్తి చేసింది. లార్సెన్ ఆ టుబ్రో( ఎల్ అండ్ టీ) దేశంలోనే 4 లక్షల కోట్ల విలువైన పనుల ఆర్డర్ బుక్ తో అతిపెద్ద కంపెనీగా కూడా నిలిచింది. అయితే 2020 ఆగస్టు ఐదున ఈ రామ మందిరం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎప్పుడైతే భూమి పూజ పూర్తయిందో.. ఈ నిర్మాణ బాధ్యతలను రామమందిర నిర్మాణ ట్రస్ట్ ఎల్ అండ్ టీ కి అప్పగించింది. ఇక ఎప్పుడైతే ఈ బాధ్యతలను ఆ కంపెనీ తీసుకుందో అప్పటినుంచి ఇప్పటివరకు ఎల్ అండ్ టీ షేర్లు 270 శాతం వరకు రాబడిని ఇచ్చాయని ఆ సంస్థ వర్గాలు. ఆగస్టు 5 2020లో ఈ కంపెనీకి సంబంధించిన షేర్ ధర 934 రూపాయలుగా ఉండేది. జనవరి 4 2024 కి కంపెనీ షేర్ ధర ఏకంగా 3452 రూపాయల రికార్డు స్థాయిలో ట్రేడ్ అవడం విశేషం.లార్సెన్ ఆ టుబ్రో( ఎల్ అండ్ టీ) కంపెనీ షేర్ ధరలు పెట్టుబడిదారులకు తిరుగులేని లాభాలను అందిం చాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్న నేపథ్యంలో.. పెద్ద కంపెనీలు నిరాశాజనకమైన ఫలితాలను నమోదు చేశాయి. కానీ లార్సెన్ ఆ టుబ్రో( ఎల్ అండ్ టీ) మాత్రం తిరుగులేని లాభాలను నమోదు చేసింది. ఈ కంపెనీకి సంబంధించి స్టాక్ బ్రోకరేజీ సంస్థలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. వచ్చే కాలంలో కూడా ఈ కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు మరింత ఆదాయాన్ని తెస్తాయని ఆ సంస్థలు చెబుతున్నాయి. ప్రముఖ బ్రోకరేజి సంస్థ నోమూరా అయితే ఈ కంపెనీకి సంబంధించి షేర్లను వెంటనే కొనుగోలు చేయడం ఉత్తమమని మదుపరులకు సూచిస్తోంది. కేవలం లార్సెన్ ఆ టుబ్రో( ఎల్ అండ్ టీ) మాత్రమే కాకుండా ఆలయంలోపల ఇతర ఇంజనీరింగ్ నిర్మాణాలను టాటా కన్సల్టెన్సీ కంపెనీకి చెందిన ఇంజనీర్లు పూర్తి చేశారు. ఇక ఈ ఆలయానికి సంబంధించి తలుపుల నిర్మాణాన్ని హైదరాబాద్ నగరానికి చెందిన అనురాధ టింబర్స్ పూర్తి చేసింది. మందిర నిర్మాణంలో ఉపయోగించే ఇటుకలపై జై శ్రీరామ్ అని రాశారు. మందిర నిర్మాణానికి దాదాపు 1800 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని నిర్మాణ సంస్థ అంచనా వేస్తోంది.

## వృద్ధులకు 3000 రూపాయలు ఫింఛన్ ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం

### సిద్ధవరము సర్పంచ్ చెన్నమ్మ ఉప సర్పంచ్ మల్లేశ్వరి



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం నాడు పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామంలో వృద్ధులకు పెంచిన పెన్షన్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇస్తున్న ఈ కానుక వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుందని నవరత్నాల భాగంగా మాట చెప్పిన ప్రకారం వృద్ధులకు 3000 రూపాయలు ఇవ్వడం దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని వైఎస్ఆర్సిపి మాట చెప్పిన ప్రకారం వృద్ధులకు మూడు వేల రూపాయలు ఇచ్చే కార్యక్రమం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీదేవి వైసిపి నాయకులు రమణారెడ్డి వెంకట్రెడ్డి రామయ్య ముండ్లపాటి ప్రకాశం తదితరు పాల్గొని సిద్దవరం పంచాయతీలో వృద్ధులకు 3000 రూపాయలు పంపిణీ చేయడం వారి కలలో ఆనందం చూసి సంబరాలు చేసుకున్నారు

## జగన్ పాదయాత్ర ముగిసిన రోజు వైసీపీ సంబరాలు



గుడివాడ : ముఖ్యమంత్రి వై ఎన్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన మహాప్రస్థానం పాదయాత్ర ముగిసి 5ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక శరత్ దియోటర్ లోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వైఎస్ఆర్సిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి నారాయణరెడ్డి, జిల్లా నాయకులు మండలి హనుమంతరావులు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, మహాప్రస్థానం విజయోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి పట్టుదలతో ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్ర ద్వారా, సమాజంలోని వివిధ వర్గాల సమస్యలను నేరుగా తెలుసుకొని, ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత, పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీలను తూచ తప్పకుండా పాటిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహోన్నత నాయకుడున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, నాయకులు కొంకితల అంజనేయప్రసాద్, వెంపంటి సైమన్, అల్లం రామ్మోహన్, రేమల్లి నీలాకాంత్(పసి), మామిళ్ళ ఏలిషా, చూండూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రభో రోడ్లు మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడండి: సామాజీక వేత్త ఆర్‌కె



గుడివాడ : స్థానిక సత్యనారాయణపురంలోని కిన్నెరా కాంప్లెక్స్ రోడ్లు పూర్తిగా గుంతల మయం కావడంతో భారీ వాహనాలు పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి ఈ రోడ్డులో ప్రజలు రావాలంటేనే భయాందోళనలతో చెందుతున్నారని వెంటనే అధికారులు స్పందిచి కనీసం రోడ్డుకు మర్మతులై చేసి ప్రాణాలు కాపాడలని సామాజీక వేత్త డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కోరారు. మంగళవారం ఈ సందర్భంగా సామాజికవేత్త ఆర్‌కె మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా స్థానిక కిన్నెర కాంప్లెక్స్ రోడ్డు మంచినీటి పైపు లీకువల్ల ఆ నీరు రోడ్లమీద చేరడంతో రోడ్లు గుంతలమయం అయ్యాన్నారు. దీని వల్ల వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడటంతో ఆ సమస్యని మునిసిపల్ అధికారులకు తెలియజేసిన సిబ్బంది తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి వెళ్తున్నారు. దీనివల్ల ప్రయోజనం లేక మళ్ళీ వాటర్ పైపు లీక్ చేయకపోవడం రోడ్లు గుంతల మయం అవుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబ్బదిత అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికంగా ఆ మంచినీటి పైపుకు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె వారియర్స్ షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, గంట ఆంజనేయులు, మట్ట జగదీష్, దివిలి సురేష్, చరణ్‌తేజ్, పాల్గొన్నారు

# మొదలైన సంక్రాంతి సందడి...

కాకినాడ, జనవరి 9,: గోదావరి జిల్లాలో సంక్రాంతి సంబరాలు వారం రోజుల ముందే రంగ రంగ వైభవంగా జరిగాయి. విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం ఐఎస్‌టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి వేడుకలు అంబరానంటాయి. విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. హిందువుల పండగల్లో సంక్రాంతి పెద్ద పండగ. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా సంక్రాంతి పండగ అంటే ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ, గోదావరి జిల్లాలు గుర్తుకొస్తాయి. దాదాపు నెల రోజుల ముందే సంక్రాంతి పండగ సందడి మొదలవుతుంది. ముంగిట ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దులు హడావిడీ పండగ సందడిని ప్రతి ఒక్క ఇంటికి తీసుకొస్తుంది. అలాంటి వాతావరణాన్ని రాజానగరం మండలం రాజానగరం లోని ఐఎస్‌టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థినిలు సంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ధరించి నృత్యాలతో అలరించారు. భోగి మంటలు, గంగిరెద్దులు, ముగ్గులు, బొమ్మల కొలువు, కోడి పందాలు, గాలిపటాలు మొదలైన సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి కాలేజీ చైర్మన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆనందం వ్యక్తం



చేశారు. ఆడపిల్లలతో కలిసి సరదాగా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. పసందైన పిండి వంటలతో సంక్రాంతి ముందే వచ్చేసిందా అన్న వాతావరణం అందరినీ ఆకట్టుకుంది.కళాశాలలో ఉన్న విద్యార్థులంతా పట్టు పరికిణీలు, లంగా ఓణీలతో తెలుగుదనం ఉట్టిపడేలా వరిచేల మధ్యలో నుంచి సంక్రాంతి పాటలకు అలరిస్తూ గోదావరి అందాలు సోయగాలతో సందడి చేశారు. ఎప్పుడూ చదువులో మునిగిపోయే మాకు సంక్రాంతి పండుగ వాతావరణంలో ఇలా ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు కళాశాల విద్యార్థినిలు. సంక్రాంతి, భోగి, కనుమ అంటే ఏంటి అనే అంశాలను చక్కగా వివరించారు విద్యార్థులు. సంక్రాంతి పాటలకు నృత్యాలు చేస్తూ అలరించారు. కాలేజీ ప్రాంగణమంతా సంక్రాంతి వైభవంతో కళకళలాడింది. సంక్రాంతి అప్పుడే వచ్చేసిందా అన్న వాతావరణం ఉట్టిపడేలా పిండి వంటలతో రుచులు చూపించి మేము చేయగలం మా అమ్మ నాన్న తాతలే కాదు అని నిరూపించారు ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ విద్యార్థినిలు. సెలవులకి ఇంటికి వెళ్లి తినడం తప్ప ఇన్ని రకాల వెరైటీ స్వీట్స్ తయారు చేయడం ఇదే మొదటిసారి అంటున్నారు విద్యా ర్థులు. ఇప్పుడున్న జనరేషన్లో పిజ్జాలు, బర్గర్లు, స్వీట్ షాపుల్లో స్వీట్లు తినే యువతకు ఒక సందేశం ఇచ్చేలా ఇన్ని రకాల సంక్రాంతి స్పెషల్ స్వీట్స్ , పిండి వంటలు తయారు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాలేజీ యాజమాన్యం మాకు చదువుతోపాటు గోదావరి జిల్లాలో అనురాగాలు, ఆప్యాయతలను కూడా నేర్పుతున్నారు. సంక్రాంతి అంటేనే కోనసీమ అంటారు. అలాంటి కోనసీమ వాతావరణం మొత్తాన్ని కొన్ని రోజుల ముందే కొలువు తీర్చారు. గంగిరెద్దులు హరిదాసు కీర్తనలు, భోగిమంటల మధ్య మహిళా విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకు న్నారు. భోగి మంటలు వెలిగించి సంక్రాంతి పాటలకు నృత్యాలు చేశారు. పల్లె వాతావరణం, సంక్రాంతి శోభ మధ్య విద్యార్థినులు సందడి చేశారు. భోగిమంటల చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. ఒకే వేదికపై సంక్రాంతి పాటలకు 3,000 మంది విద్యార్థులు ఒకేసారి నృత్యాలు చేసి అలరించారు. ఇన్ని వేల మంది విద్యార్థులు ఇలా సంక్రాంతి సంబరాలు చేసుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు విద్యార్థినులు. ఇంటికి వెళితే కేవలం కుటుంబ సభ్యులతో మాత్రమే ఉంటాము. కానీ కళాశాల ప్రాంగణంలో వేలమంది ఒకే తాటిపైకి చేరి సంబరాలు చేసుకోవ డం పట్ల చాలా ఆనందం వ్యక్తం చేశారు.

# టీడీపీ, జనసేన నేతల విబేధాలు

## గిద్దలూరులో నువ్వా.. నేనా..?

ఒంగోలు: ప్రకాశం జిల్లా గిద్దలూరులో టీడీపీ వైసీపీ మధ్య పచ్చగడ్డి వస్తే భగ్గుమంటుంది. ఇరు పార్టీల నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ విబేధాలను తారా స్థాయికి తీసుకెల్తున్నారు. ఒకపక్క అధినేతలు ఇద్దరు కలిసి 2024లో అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాలు పన్నుతుంటే.... గిద్దలూరులో మాత్రం ఇరు పార్టీల ఇంఛార్జీలు నువ్వా నేనా అంటూ మాటల యుద్ధం కొనసాగిస్తున్నారు. ఇక్కడ టీడీపీ ఇంచార్జీగా మాజీ ఎమ్మెల్యే ముత్తుముళ్ల అశోక్ రెడ్డి ఉన్నారు. ఈయన గత ఎన్నికల్లో గిద్దలూరు నుండి టీడీపీ తరుపున పోటీ చేసి వైసీపీ అభ్యర్థి చేతిలో భారీ తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక జేఎస్పీ ఇంఛార్జ్ బెల్లంకొండ సాయిబాబు గత ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ కు జనసేన అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం ఈయనను గిద్దలూరు జనసేన పార్టీ ఇంఛార్జ్‌గా అధినేత పవన్ కళ్యాన్ నియమించారు. టీడీపీ, జేఎస్పీల మధ్య పొత్తు లేనంత వరకు ఈ ఇద్దరు ఇంఛార్జీలు ఎవరి పని వారు చేసుకుంటూ పోయారు. అయితే ఇటీవల ఇరుపార్టీల అధినేతలు రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో గిద్దలూరు లోని టీడీపీ, జనసేనలో విబేధాలు బయటపడుతున్నాయ్. ప్రకాశం జిల్లాలో జనసేన బలంగా ఉన్న నియోజికవర్గాల్లో గిద్దలూరు కూడా ఒకటి. అదే ఇప్పుడు అశోక్ రెడ్డి, సాయిబాబు మధ్య విభేదాలకు కారణంగా కనిపిస్తుంది. పొత్తులో భాగంగా జిల్లాలో దర్శి, గిద్దలూరు సీట్లు జేఎస్పీకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో అలెర్ట్ అయిన అశోక్ బాబు వచ్చే ఎన్నికల్లో టీడీపీ నుండి తనే బరిలో ఉంటారని తన వర్గం నేతలతో ప్రచారం చేసుకుంటున్నారట.జేఎస్పీ ఇంఛార్జ్ సాయిబాబు రంగంలోకి దిగి అశోక్ రెడ్డి పై విమర్శలు ఎక్కు పెట్టారు. బాలాజీ, అశోక్ రెడ్డిల వైఖరిను ఖండించారు. అశోక్ రెడ్డి కావాలని జనసేన నేతలను దూరం పెడుతున్నారని మండపడ్డ సాయిబాబు జనసేన సొంతగా కార్యక్రమాలు నిర్వహించుకుంటుందని తేల్చేసారు. మరోవైపు టిక్కెట్ కన్ ఫర్మ్ కాకున్నా అశోక్ రెడ్డి వర్గం చేస్తున్న ప్రచారం పై జేఎస్పీ నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ప్రస్తుతం గిద్దలూరు టిక్కెట్ కోసం టీడీపీ నుండి అశోక్ రెడ్డి పావులు కదుపుతుండగా జనసేన నుండి సాయిబాబుతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోదరడు ఆమంచి స్వాములు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమచారం.

# మంత్రి బుగ్గనకు టిక్కెట్ డౌటే..

కర్నూలు, జనవరి 9: నియోజకవర్గాల్లో ఎదురీదుతున్న అభ్యర్థులను మార్చేందుకు అవకాశం ఉంటే ఇతర నియోజకవర్గాలకు మార్చేందుకు సీఎం జగన్ తీవ్ర కసరత్తు చేస్తు న్నారు. ఇప్పటికే రెండు జాబితాలుగా 38 మంది చోట్ల ఇంచార్జులను మార్చారు. మూడో జాబితాపై విస్తృత కసరత్తు నిర్వహిస్తున్నారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి పలు జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు, నేతలు వస్తున్నారు. కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ ఇంఛార్జి నియామకంపై సీఎం కసరత్తు చేస్తున్నారు. డోన్ ఎమ్మెల్యే, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎంవోకి పిలిపించారు సీఎం. అక్కడ బుగ్గనకు ఎదురుగాలి వీస్తోందన్న ప్రచారం జరుగుతున్న సమయంలో ఆయనను సీఎంవోకు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. ఆయనను మారిస్తే.. పార్లమెంట్ కు పంపుతారా లేకపోతే.. వేరే నియోజవకర్గం నుంచి టిక్కెట్ ఇస్తారా లేకపోతే.. ఎమ్మెల్సీ ఇస్తారా



అన్నదానిపై ఇంకా చ్రచలు జరుగుతున్నాయి. చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు ఉన్నారు. వీరితో పాటు రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విజయనగరం ఎంపీ చంద్రశేఖర్, ఎంపీ మార్గాని భరత్ లు క్యాంప్ ఆంఫీసులో చర్చలు జరుగుతున్నారు. నందికొట్కూరు నియోజకవర్గ ఇంఛార్జి మార్పుపై సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గ ప్రస్తుత ఇంఛార్జి బైరెడ్డి సిద్దార్థ రెడ్డికి సీఎంవో నుంచి పిలుపు వచ్చింది. నంది కొట్కూరు ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్ అభ్యర్థిత్వాన్ని బైరెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఎస్సీ రిజర్వుడు స్థానం కావడంతో బైరెడ్డి అక్కడి నుంచి పోటీ చేయలేరు. కానీ ఆయన తాను చెప్పిన అభ్యర్థికే టిక్కెట్ ఇవ్వాలంటున్నారు.అయితే సీఎం జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యే అర్థర్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలుస్తోంది. మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జి నియామకంపై కూడా సీఎం జగన్ కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సీఎం క్యాంప్ కార్యాలయానికి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, మార్కాపురం జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిలకు పిలుపు వచ్చింది. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఇరువురితో హైకమాండ్ చర్చిస్తోంది. మరో వైపు.. విజయనగరం పార్లమెంట్ ఇంఛార్జి నియామకంపై కూడా కసరత్తు చేస్తున్నారు. సీఎంఓ పిలుపుతో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అనంతరం సీఎం జగన్ తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. విశాఖ లోక్ సభ స్థానం నుంచి బొత్స సత్యనారాయణ సతీమణి పేరును వైసీపీ ప్రచారంలోకి తెచ్చింది. గతంలో విజయనగరం నుంచి ఎంపీగా బొత్స ఝాన్సీ గెలిచారు ఇప్పుడు విశాఖ నుంచి పరిశీలి స్తున్నారు. అయితే ఈ అంశంపై తనను ఎవరూ సంప్రదించలేదని.. తనతో ఎవరూ మాట్లాడలేదని.. బొత్స సత్యనారాయణ చెబుతున్నారు.

